కథ

భారత పౌరులు

తోట వెంకటాద్రి

నాకు టైము అయింది. యేంటో డ్యూటీ కెళ్ళాలనగానే నెత్తిమీద పిట్ట పిడుగు పడ్డట్లుంది. యింటికొచ్చేటప్పుడుంటే ఉత్సాహం ఆఫీసు కెళ్ళేటప్పుడుండదు.

ఇంటికీ ఆఫీసుకూ రమారమి నాల్గు మైళ్ళదూరం ఉంది. నాబోటిగాడు యెంత త్వరగా నడిచినా పది నిమిషాలు ఆటో, యిటో రెండు గంటలు పడుతుంది. తిరిగి ఆఫీసునుంచి యింటికొచ్చేటప్పుడూ అంతే. ఈ విధంగా రోజుకు నాలుగు గంటలు, అమూల్యమయిన నా జీవితకాలంలో ఎంతకూ పనికి రాకుండా వ్యర్థమైపోతున్నాయి. సిటీ బస్సులో పోదామనుకుంటే రాను పోను ఆరణాలు కావాలి. ఇట్లా నెలమొత్తంమీద లెక్కవేసుకుని చూచుకుంటే, పదిరూపాయలు పై చిల్లర అవుతుంది. ఆ పదిరూపాయలుంటే, పదిరోజులకు సరిపొయ్యే ఆహారసామగ్రి కనీసం బ్లాకుమార్కెట్లో నన్నా కొనుక్కోవచ్చు. సైకిలుమీద పోదామనుకుంటే, నాకు సైకిలులేదు. మా డిపార్టుమెంటులో సైకిల్ అడ్వాన్సుకు అని కొంత డబ్బు ప్రతిసంవత్సరమూ ఇస్తూవుంటారు. నేనా సైకిల్ అడ్వాన్సుకు మూడేండ్ల నుండి దరఖాస్తులు పంపుతూ వస్తున్నాను. కాని, యింత వరకూ అది వచ్చినపాపాన పోలేదు. పై అధికారులు తమ బంధువర్గానికీ, అభిమాన పాత్రులకూ ముందుగా అడ్వాన్సు మంజూరుచేసి, తతిమ్మా దరఖాస్తులన్నింటిని బుట్టదాఖలా చేస్తారు. ఎవడైనా ఓ 'కొంటెవాడు' యిదేం అన్యాయమని అడిగితే డబ్బు ప్రస్తుతం లేదంటారు. నువ్వు చేసేదేంటో చేసుకోమంటారు. పైపెచ్చు వాడిమీద పై అధికారులు ఓ కన్ను వేసి వుంచుతారు.

నాలుగు గంటలకే నే నాఫీసులో ఉండాలి. కాబట్టి యింటివద్ద నుంచి రెండుగంటలకే బయలుదేరాలి. డ్యూటీకి పనికివచ్చే దుస్తులు వేసుకొని పరిగ్గా రెండుగంటలకు బైటుకొచ్చాను. బయటికొచ్చేసరికి మాయింటి పక్కన నివసిస్తున్న దామోదరం గారి భార్య వచ్చి "మీరయినా కొంచెం తొందరగా యింటికిరండి. పిల్లకు చాలా జబ్బుగావుంది. వారు ఎప్పుడొస్తారో యేమిటో"నని వాళ్ళో యెంతో దీనంగా చెప్పింది.

దామోదరం కూతురు రెండుసంవత్సరాల వయస్సుగలది. రోజూ మా ఇంటికొచ్చి ఆడుకుంటూ వుండేది. దాదాపు పదిరోజుల్నుంచీజబ్బుతోవుంది. ఇప్పుడు పిల్లపరిస్థితిప్రమాదంగావుందొచ్చు.పిల్లకు ప్రాణం మీద కొచ్చినప్పటికీ ఆయన రెప్పుడూ త్వరగా యింటికిరాడని అప్పుడప్పుడు నా భార్య అంటూ వుండేది. పోనీ నాలుగురోజులు సెలవు తీసుకొని అయినా యింట్లో వుండడు. దామోదరం ఓ బట్టల దుకాణంలో గుమస్తా పనిచేస్తున్నాడు. జమాఖర్చులు లెక్క పూర్తిచేసుకొని యింటికొచ్చేసరికి పదీ పదకొండు మధ్యనవుతుంది. తన కూతురుకు జబ్బుగా ఉందని తెలిసికూడా ఆయనముందుగా ఇంటికెందుకు రాడో వాకర్థంగాలేదు. ఆయన్ను అడగటానికయినా నాకెప్పుడూ వీలు చిక్కలా. ఆవేళ సేవయినా ఓగంట సెలవు తీసుకుని, లేదా ఆవేళ పూర్తిగా సెలవు తీసుకుని వస్తాడనుకున్నాను. మళ్ళీ యింట్లోకొచ్చి ఓ అర్థరూపాయి టేబులో వేసుకొన్న వాణ్ణై, సిటీ బస్సులో యెక్కి ఆఫీసుకు బయలుదేరాను.

బస్సుదిగి ఆఫీసులో అడుగు పెట్టేసరికి రెండున్నరయింది. వెళ్ళీవెళ్ళడంతోనే మా రికార్డుక్లర్కు, "హలో హాయ్! యీవేళ చాలా తొందరగా వొచ్చావ్! భేష్! యిదుగో అర్డీ! నారాయణరావు పంత్ ఢిల్లీ రిజిస్టరు త్తరం నెంబరు 2319 లిస్టులో రాయకుండా యెక్కడికో పంపించాట్ట. ఢిల్లీ పోస్టుమాస్టరుకు రాసి దాని అడ్రసేంటో కనుక్కోవాలి. తరవాత మనం పంపించాల్సిన ఖాళీ సంచులు కట్టించాలి. అదయింతర్వాత నూపర్నెంటు ఆఫీసునుంచొచ్చిన కాయితాలుచూచి, వెంటనే వాటికి జవాబులు రాసి పంపించాలి. వాడిదుంపతెగ మన కరస్పాండెన్సు క్లర్కు చెప్పకుండా పైరు హాజరయినాడోయ్. సమయానికొచ్చావ్" అంటూ నాకు సంబంధించనిపనులు పురమాయించడం మొదలు పెట్టాడు.

"సార్! నా కీవేళ సెలవుకావాలి. ఇంటిదగ్గర ప్రాణంమీదికొచ్చిన పనుంది. అందుకనే ముందుగావచ్చా. దయచేసి యీ వేళ..."

"అందరికీ ప్రాణంమీదకొచ్చిన పనులే ఉంటయ్యోయ్. చూడు, మా రెండోవాడికి పన్నెండేళ్ళున్నయ్యో లేవో అప్పుడే దృష్టిదోషం వచ్చింది. పొద్దున్న వెళ్లి డాక్టరుకుచూపించి వాడి సరిపొయ్యే అద్దాలేంటో కనుక్కుందామనుకున్నా. గాని ఆఫీసు పనులవల్ల వెళ్ళలేకపోయా. ఆఁ! మర్చిపోయ్యా. కళ్ళ ఛేలిన్సు తయారు చేయాలోయ్! అది చాలాముఖ్యం కొంచెంకూర్చో! నువ్వయితే అరగంటలో పనంతా చేస్తావు."

"కాదుసార్! ఈవేళ..."

"సరే! నే చెప్పేది వినుముంచు: అక్కర్లేదీ యీవేళ తనవంట్లో బాగులేదని యిందాకనే కొచ్చి చెప్పిపోయాడు. ఒకవేళ అతను రాలేకపోతే ద్రోణాచలం బండికి నువ్వెళ్లాల్సుంటుంది. ఎట్లా యివ్వమన్నాన్ సెలవు మరి?"

"అతను రాలేక పోతే యింకెవర్నన్నా పంపించండి. యీ వేళ నాకు మాత్రం..." అని నసిగాను.

"ఇంకోమనిషిని పంపిస్తే ఎక్స్ట్రా డ్యూటీ యెలవెన్సుమీద పంపిచాలి. స్పేరులో మనిషుండగా అలవెన్సుమీద యింకోమనిషిని పంపిస్తే మన డిపార్టుమెంటు ఊరుకుంటుందటోయ్! ఏంటి, అసలు యేం తెలియనట్లు మాట్లాడతావేం?" అన్నాడు మా పెద్ద.

"యెట్లానండి మరి!"

"యెట్లా యేముందీ? ఆరుగంటలకు మన్నాడు బండి చూచి, అంతా సరిగ్గా వస్తే, యింటికెళ్ళి పని పూర్తిచేసుకుని, మళ్ళీ పదింటికి ద్రోణాచలం బండికి రా. దానికీ అంతా వస్తే, హాయిగా యింటికెళ్ళి పండుకో!"

యిహ ప్రయోజనం లేదనుకొని, హాజరు పట్టీలో సంతకం పెట్టి కుర్చీలో కూలబడ్డాను. రికార్డు క్లర్కు నాకు కాయితం పెన్సులూ యిచ్చాడు రఫ్ పేపిల్లు తయారు చేయమని.

అయిదు గంటలయింతర్వాత ఆఫీసు మూసేసి అంతా బైటుకొచ్చాం. ఓ మనిషి సైకిలుమీదవచ్చి, రికార్డు క్లర్కుకు ఓ ఉత్తరం ఇచ్చిపొయ్యాడు. రికార్డు క్లర్కు ఉత్తరం చదివి, "మన సోమయ్య కొడుకు వివరు అండ్ స్లీపన్ వ్యాధితో చాలా రోజులనుండి బాధపడుతున్నాట్ట. వాణ్ణీవేళ ఆసుపత్రిలో చేర్పించడానికి సెలవుకావలసివచ్చిందట అందుకని ఉత్తరం పంపాడు. యింటి దగ్గరుండి పెద్దదొరలాగ ఉత్తరం పంపకపోతే పొద్దున్నే నా కొచ్చి చెప్పకూడదూ?" అన్నాడు మొహం చిట్లించుకొని.

"ఆఫీసుకొచ్చి చెప్పకుంటే మీరు సెలవు మంజూరు చేస్తారో లేదో అని ఉత్తరం పంపించాడు. యేమయినా సరేనని" అని అన్నా నేను.

"నువ్వూ అట్లానే చెయ్యకపొయ్యావా చూచేవాడి తమాషా. అయినా లేపతన్ని రానీ చెబుతా!" ననుకుంటూ మా కరస్పాండెన్సు క్లర్కు సోమయ్య పంపించిన ఉత్తరాన్ని టేబులో పెట్టుకొని రికార్డు క్లర్కు యింటికెళ్ళిపోయాడు.

మా రికార్డాఫీసు ప్రక్కనే ఉంది రైలు స్టేషను. మన్మాడు బండి అయిదు నిమిషాల తక్కువ ఆరు గంటలకు బయలుదేరుతుంది. యీ గంటసేపు ఆఫీసు వరండాలో ఒంటరిగా కూర్చుని తపస్సు చేసే బదులు స్టేషన్లోనే గడుపుదామని నిర్ణయించుకొని, స్టేషనులోపలికెళ్ళి అవతల మన్మాడుబండి వచ్చే ప్లాటుఫారం మీద సిమెంటు బెంచిమీద కూర్చున్నాను.

భర్త త్వరగా యింటికిరాడని సుందరమ్మపాపం నన్నయినా రమ్మంది. పిల్లకే సమయానికేం ప్రమాదం వాటిల్లుతుందోనని. యీ మన్మాడు బండి కెళ్ళే సార్టరు యెవరైనా లేకారణం చేతనన్నా రాలేకపోతే నేనెళ్ళాల్సి వుంటుంది. వెళ్ళితే మళ్ళీ మూడోరోజు ఉదయమే యింటికొచ్చేది. దామోదరం తన పిల్లకు జబ్బుగావున్నా యప్పుడూ ఆసుపత్రికెళ్ళి చూపించిన పాపాన పోలా. అరనిన్నే హితుడు డాక్టరొకాయన రెండుమూడుసార్లుమాత్రం ఇంటికొచ్చి చూచిపోయినట్లుంది. ఈవేళ పిల్లకు రోగం బాగా ముదిరివుండొచ్చు. అందుకనే దామోదరంభార్య నన్ను రమ్మన్నది - అని ఆలోచించుకుంటూ సార్టర్లవరయినా వచ్చారోలేదో చూచుకుంటూ కూర్చున్నాను.

కాస్సేపటికి మన్మాడుబండివచ్చింది. బండిలో పనిచేసే సార్టర్లందరూ మీరు పోకుండా హాజరయ్యారు. అంతాబొచ్చినందుకు వాకు కొంత ఆనందమయిందనే చెప్పాలి. యిహ ఇప్పుడింటికెళ్ళి దామోదరం కుటుంబాన్ని చూడొచ్చు. అవసరమయితే డాక్టరాన్నికెళ్ళి దామోదరాన్ని యింటికి పంపించవచ్చు-అని అనుకుంటూ స్టేషనులోంచి బైటపడి బస్సు స్టాండుకు వారిలేశాను.

బస్సుదిగి యింటికెళ్ళేసరికి యేడుస్తున్నర దాటింది. దామోదరం పిల్లను చూశాను. కన్నుమూసుకొని పండుకొనివుంది.

"ఓ గంటసేపట్నుంచీ అట్లా వుందండీ!" అని సుందరమ్మ చెప్పింది. నాకు సెలవు దొరకలేదని, దుకాణానికివెళ్ళి దామోదరాన్ని పంపిస్తానని సుందరమ్మతోచెప్పి, యింట్లోకొచ్చి రెండు సెలుకులుతిని, యింకో అర్థరూపాయిడబ్బులు టేబులో వేసుకుని దామోదరం పనిచేస్తున్న బట్టలదుకాణానికెళ్ళాను.

ఆయన చిత్తా, ఆవర్జా, ముఫర్జాలో మునిగి తేలుతున్నాడు. నేను వచ్చింది గమనించనేలేదు.

"దామోదరంగారూ!"అనిపిల్చాను, తలకాయవంచుకొని రాసుకొంటున్న మనిషితో.

"ఓహో! మీరా? యేం యిటొచ్చారు?" అని అడిగాడుతలెత్తి దామోదరం నన్ను.

"మీ అమ్మాయికి చాలా జబ్బుగా వుంది....."

"ఊంది. ఆ విషయం మీరు నాకిప్పుడు కొత్తగా చెప్పక్కర్లా"

"సుందరమ్మగారు మిమ్మల్ని కొంచెం త్వరగా రమ్మందండీ"

"అది రోజూ నన్ను తొందరగానే రమ్మంటుంది. పోయి మాత్రం యేం లాభం?" అని దామోదరం నన్ను ప్రశ్నించాడు.

"ఏంటట్లా అంటారు?"

"పిల్ల బతుకుతుందని నాకేం నమ్మకంలేదు. యిదివరకు పోయిన శాస్త్రీలతో దీన్ని చూపిస్తాను. చూడు కనవసరంగా"

"అయ్యయ్యో అంటారేం? పాపం సుందరమ్మగారు..."

"దాని గోల దెప్పుడూ ఉంటూనే ఉంటుందండి. పిల్ల పోతుందని, నాకేం పికరు లేదు. చస్తేచావనియ్యండి. దుకాణం పని పూర్తయింతర్వాత యింటికొస్తా. యీరోపనిపూర్తి అయిందన్న సంతృప్తి కలుగుతుంది" అన్నాడు.

"మీ రిప్పుడు రావాలి. రాకపోతే నేనిక్కణ్ణుంచి కదలను" అని నేను పట్టుబట్టాను. దాని కాయన యేమనుకున్నాడో యేమో, "సరే! ముందు మీ రెళ్ళండి! పుస్తకాలుసర్ది, మానేటు నడిగివస్తా" నన్నాడు దామోదరం.

"మళ్ళీరాకుండా వుండేరు. నేనిప్పుడుమ్యూటీమీదపోతున్నా"నని చెప్పి అక్కణ్ణుంచి బస్సుస్టాండ్ వైపుకుమరలాను. కూతురు ప్రమాదావస్థ దామోదరాన్ని కించిత్తు చలింపచేయలేదు. మీరు మిక్కిలి అతని మాటల ధోరణి పిల్లచస్తేనే బాగనిపిస్తుంది. యింటికి త్వరగా చేరుకుంటాడో లేదో అన్న అనుమానం పీడిస్తూనే ఉంది. బస్సెక్కి స్టేషను దగ్గర దిగాను. అనుకొన్న ప్రకారం ద్రోణాచలం బండి తొమ్మిదిన్నరకు ప్లాటు ఫారంమందు కొచ్చింది. సార్టర్లందరూ వచ్చారు. రాలేదేమో అనుకున్న అక్కరాలీకూడా ముక్కు కుంటూ, మూలు క్కుంటూ వచ్చాడు.

"యేం వంట్లో బాగులేక పోతే యెందు కొచ్చావ్ డ్యూటీకి? నువ్వు రాకపోతే అర్డీ నీ బదులున్నాడుగా" అంటూ ఓ సార్టరు అక్కరాలీని అడిగాడు.

"యేం చెయ్యాలి భాయ్! రెండ్రోజులు క్యాజుఅల్ లీవు యివ్వమని రికార్డు క్లర్కు నడిగితే వీల్లేదన్నాడు. పోతే మెడికల్ సర్టిఫికెట్టు యిచ్చి యింటి దగ్గరుండాలి. రెండ్రోజులకు మెడికలు సర్టిఫికెట్టు ఎందుకని అట్లాగే

(తరువాయి 5 వ పేజీలో)

ఆకలిమంటలకు ఆహుతి అవుతున్న చేనేత పారిశ్రామికుల దుర్భర స్థితి

నూలు ధరల తగ్గింపు, బట్టపిడుదలకు మార్కెట్లు చూపుటే పరిష్కార మార్గం

ఆంధ్రదేశంలోని చేనేత పారిశ్రామికుల స్థితి ఎంతనిషమంగా ఉందో ఇటీవల భీమవరం తాలూకా వేంపాడు గ్రామంలో ఒక చేనేత పారిశ్రామిక యువకుని ఆత్మహత్య ఉదంతంవలన స్పష్టమవుతుంది. ఇదే జీవన్మరణ సమస్యలో దేశంలోగల లక్షలాది చేనేత పారిశ్రామిక కుటుంబాలు తల్లడిల్లి పోతున్నాయి.

యీసమస్య యింత క్లిష్టమై పోయిందనేవిషయం కేంద్రప్రభుత్వానికి తెలుసుఅయినా నిర్దిష్టమైన విధానంతో సమస్యను పరిష్కరించడానికిహృదయపూర్వకంగా ప్రభుత్వం ముందుకు రావడంలేదు. సరిగదా పాతవిధానాలనే కొనసాగించుతున్నది.

ఈమధ్య కేంద్రప్రభుత్వం నూలుపై కంట్రోలు, రేషనింగులు రద్దుచేయడంతో మిల్లుయజమానులు, వర్తకులు మార్కెటును తమగుప్పెళ్ళలో పెట్టుకొని ఆడిస్తున్నారు. డిశంబరు నెలలో ఎక్స్‌మిల్లురేట్లకంటే పడిపోయిన నూలు ధరలు క్రమేణ పెరగనారంభించాయి. పదిపౌనులుకట్ట రు.16-0-0;ప 22-0-0; రు.35-0-0 లుగా వున్న 20, 40, 60 నెంబర్లు ప్రస్తుతం రు.20-8-0; 31-8-0; రు. 47-0-0 లకుకూడ లభించడంలేదు. మధ్యదళారులు వీలుననుసరించి ఎగుడు దిగుడు వ్యాపారం సాగిస్తున్నారు. నూలుధరలలో యీవిధంగా వున్నప్పుడు బట్టలధరలు ఒక్కొక్కచోట పెరగడం లేదుసరిగదా బట్టలమార్కెటు మరింత మాంద్యంలో పడ్డది. నూలుధరల నను సరించి బట్టల ధరలు లేకపోవడం వలన మజూరీలు పడిపోతున్నాయి. 6 నెలలక్రితం స్థాయికూడా యీనాడు లేదు. 42 గజాలుగల సాగనేపై 4-8-0; 5-0-0 మించి పారిశ్రామికునికి ముట్టడంలేదు. నూలు మార్కెటు పెరుగుదల, బట్టల మార్కెటు తరుగుదల మూలంగా ఘాస్టర్ వీవర్సు మజూరీల కోతకు ప్రయత్నిస్తున్నారు.

సహకార సంఘాలు మూలపడ్డాయి

రెండోప్రక్క కంట్రోలు, రేషనింగులు రద్దు చేసేత సహకారసంఘాల మనుగడకు తీరని ప్రమాదం యేర్పడింది. అసలే దేశంలో చేనేతబట్ట విడుదలగాక వేలాది సంఖ్యలోసంఘాలకు నష్టందాపురించింది. కార్యకలాపాలు పూర్తిగా స్థంభించాయి. పారిశ్రామికుల జీవిత పరిస్థితి విచ్ఛిన్నం గావడంవల్ల బకాయిలు ఎక్కువైనాయి. రాష్ట్రంలోగల సంఘాలన్నీ మూతపడే స్థితి ఏర్పడింది. యీ స్థితిలో కేంద్ర ప్రభుత్వం నూలు ఎగుమతులు స్వేచ్ఛగా కొనసాగించ వచ్చునని ప్రకటించడంతో నూలు సరఫరా సమస్య మొదటికొచ్చి, సప్లయి తగ్గిపోయింది. స్థానిక మార్కెటులో నూలు సరఫరా ఎట్లావున్నా చేనేత సంఘాలకు సరఫరా 2½ రెట్లు తగ్గిపోయింది. వాటిలోనైనా కావలసిన నెంబర్లు లభ్యంకావు. మన రాష్ట్రానికి వచ్చే నూలు పంపిణీలో కోటా సెలసెలకు ఏ రకంగా తగ్గిపోతున్నదో యీ క్రింది అంకెలు వెల్లడిచేస్తాయి. అదే రకంగా సంఘాల సెల కోటా ఎంత దారుణంగా పడిపోతున్నదోకూడ యీ అంకెలు వివరిస్తాయి.

మన చెన్నరాష్ట్రానికి 1952 ఆగస్టు నెలలో 13,718 బేళ్ళు కేటాయించారు. దానిలో రాష్ట్ర చేనేత సంఘానికి 4,467 1/4 బేళ్ళను సప్లయిచేశారు. 1952 డిశంబరుమాసములో 11,050½ బేళ్ళు కేటాయించబడినవి. దానిలో రాష్ట్ర చేనేతసంఘానికి 1,876 3/4 బేళ్ళు విడుదలచేశారు.

ప్రభుత్వ పక్షపాతవిధానం

పై ఉదాహరణలుబట్టి మనకు రెండు విషయాలు బోధపడతాయి. (1) మిల్లు యజమానుల ప్రయోజనాలకు ఏమార్కెట్టు సీలుగావుంటుందో ఆమార్కెట్టును నుపయోగించుకోడానికి ప్రభుత్వము అవకాశం యిచ్చింది. కంట్రోలు రేషనింగు రద్దుచేసి ఎగుమతులకు పూర్తిస్వేచ్ఛ కల్గించటంతో ఇది బుజువైనది. (2) విశాలమైన భారతదేశం పాకిస్తాన్-ఇండియాలుగా విడిపోయిన తర్వాత నూలు సమస్య తీవ్రమయినది. ఇండియాలో మిల్లులకు కావలసిన ప్రత్తి పాకిస్తాన్ ప్రాంతంలో లభిస్తుంది. పాకిస్తాన్ ప్రత్తికి ఇండియా పెద్ద మార్కెటు. 100 కి 50 వంతులు దూది ఇండియా దిగుమతి చేసుకునేది. యీ రెండు దేశాలకు ఆర్థిక, రాజకీయ సంబంధాలు చెడిపోయిన తర్వాత దిగుమతి ఆగిపోయింది. పాకిస్తాన్ ప్రత్తి కావాలంటే అమెరికన్ కోటీశ్వరులతో బేరం చేసుకోవాలి. అందుకే 40 నెంబరు నూలు ధరలలో వ్యత్యాసం ఏర్పడింది.

ఒకప్రక్క నూలుధరలు పెరగడం, రెండోప్రక్క నేసిన బట్టకు ధరరాక

శ్రీ మాడా నాగలింగం

మాంద్యం యేర్పడడం యీ రెండూ పారిశ్రామికుని పరిస్థితి గతరోజులకన్నా ఎన్నో రెట్లు కృంగదీసింది.

చీరల, ధోవతుల కేటాయింపు పట్టి బూటకం

చేనేతవారిఆందోళన చల్లార్చడానికి చీరలు, ధోవతులు ఉత్పత్తిని కేటాయించాలని యిండియా ప్రభుత్వానికి సిఫార్సుచేస్తూ మద్రాసు ప్రభుత్వం తీర్మానించింది. ఆ తీర్మానం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 1/4 అంగుళం మించిన అంచుదోవతులు 100 కి 40 వంతులు మిల్లులు ఉత్పత్తి చేయరాదని ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వ చర్యన్ను మిల్లు యజమానులు పెద్దగా వ్యతిరేకించలేదు. దీనిలోని చిదంబర రహస్యం ఏమిటి?

ఈ పారిశ్రామిక యుగంలో చేనేత పరిశ్రమకు తగిన రక్షణ యేర్పడాలని 1936 నుండి చేనేత సంఘాలు తగిన ఆందోళన చేస్తూవచ్చినాయి. దాని ఫలితంగా 1939 లో 2 అంగుళముల వెడల్పుకు మించని అంచుగల చీరలు, 1/4 అంగుళముల వెడల్పుకు మించి అంచుధోవతులు, మరికొన్ని రకములు మిల్లులలో ఉత్పత్తిని నిషేధిస్తూనూ, చేనేతకు కేటాయించుతున్నూ ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పుడు పాత నిర్ణయ మను సరించే 100 కి 40 వంతులు అంచు ధోవతులు చేనేతకు కేటాయించారు. నూతన నిర్ణయం చేనేత పారిశ్రామికుల పైగల నిజమైన సమకారంతో చేసిన చర్యగా భావించవచ్చునా? లేక ఏడ్చే వారి కళ్ళనీళ్ళు తుడవడానికి చేసిన పన్నాకమేనా? 1/4 అంగుళం మించిన అంచు ధోవతులు మిల్లులలో నూటికి 40 వంతులు ఉత్పత్తి చేయరాదని ప్రభుత్వ టుత్తరువు. నిజంగా ధోవతులు ధరించే భారతీయులు 1/4 అంగుళం మించని అంచుధోవతులు ధరిస్తారు. మించిన అంచుధోవతులు చాల అరుదుగా ధరించడం కన్పిస్తుంది. ప్రభుత్వ నియమప్రకారం రెండు వుద్దేశాలు నెరవేరాలి.

ఒకటి మిల్లు యజమానుల ప్రయోజనాలకు దెబ్బ తగలకూడదు. రెండు: ఆకలిమంటలతో అల్లాడుతూ నిరుద్యోగం, నిరాశ నిస్పృహాలతో నకనకలాడిపోతున్న చేనేతవారి ఆందోళన చల్లార్చాలి. అనే ప్రభుత్వ ఉద్దేశం. ఈ చర్యలను పెట్టుబడిదారీ పత్రికలన్నీ దాదాపు సమర్థించాయి. చేనేతవారి శ్రేయస్సు, అభివృద్ధికోరే సంఘాలుమాత్రం దీనిలోని చిదంబర రహస్యాన్ని బట్టబయలు చేశాయి.

విదేశబట్ట దిగుమతి ప్రవాహాన్ని అరికట్టాలి

చేనేతవారు నేసిన బట్ట విడుదల ఒక పెద్ద సమస్య అయినప్పుడు దేశంలోను, విదేశాలలోను, మార్కెటు మంచిదంటం ప్రభుత్వధర్మం; కర్తవ్యత. ఏ వ్యాపారానైనా మార్కెటు పని ప్రధాన అంశం. దాని న్యాయంపై, ధర్మత్వం ప్రభుత్వం చేసినట్లే ఆ వ్యాపారం, ఆ వ్యాపారంపై ఆధారపడే అనేక జనసామాన్యపు మనుగడ సౌకర్యమనుతుంది. కాని నేత ప్రభుత్వం చేసేత పరిశ్రమల్లాంటి జాతీయ పరిశ్రమలకు రక్షణ యిచ్చినట్లు కనిపించడంలేదు. గనుకనే ఇతర దేశాలు అమెరికా, బ్రిటన్ జపాన్ యొక్క బట్ట ప్రవాహంగా దిగుమతికి స్వేచ్ఛా అవకాశాలు యిచ్చింది.

దేశంలోగల మిల్లుబట్టతోనే పోటీ చేయలేక దెబ్బతింటున్న చేనేతపరిశ్రమ విదేశబట్టపోటీ మరీ కృంగదీస్తున్నది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు కాలంలోకూడా చేనేతబట్ట ఎగుమతి సౌకర్యాలుండేవి. కాని మన ప్రభుత్వం ఆఎగుమతి సౌకర్యాలు నిషేధించడం వల్ల పరిశ్రమ తల్లక్రిందులైందని అంగీకరించాలి.

ఇండియా - పాకిస్థాన్ మధ్య వర్తకం ప్రోత్సహించాలి

దీనికితోడు ఇండియా-పాకిస్తాన్‌లు ఏకఖండంగా వున్నప్పుడు ఇండియాలో తయారైన బట్ట 100 కి 25 వంతులు పాకిస్తాన్ ప్రాంతాలకు ఎగుమతి అయ్యేది. నేడు యీ రెండు దేశాలకు ఆర్థికంగా రాజకీయ సంబంధాలు చెడిపోయిన మీదట యెగుమతి ఆగిపోయింది. యీ రెండు కారణాలు చేనేత పరిశ్రమను అభివృద్ధి అటుంచి ఘోర విపత్తులో ముంచాయి. ఈనాడు పాకిస్తాన్ మార్కెటును అమెరికా - జపాన్ పెట్టుబడిదారులు ఆక్రమించుకున్నారు. ఒక్క జపాన్ నుండి 100కి 50 వంతుల బట్ట పాకిస్తాన్ దిగుమతి చేసుకుంటున్నది. అంతేగాక 1951 ఏప్రిల్ నుండి 52 మార్చి వరకు విదేశాలనుండి 47 కోట్ల గజాల బట్ట మన దేశం దిగుమతి చేసుకున్నదని పరిశ్రమల శాఖామంత్రి శ్రీ కృష్ణమాచారి ఒకప్రశ్నకు వివరణ యిచ్చారు. అంటే చేనేత పరిశ్రమ ఉత్పత్తి చేస్తూన్న మొత్తంలో సగభాగం దిగుమతి అయిందన్న మాట.

విదేశ బట్ట దిగుమతివల్ల దేశంలో చేనేత మగ్గాలు ఎలా మూలకు నెట్టబడుతున్నాయో సుప్రసిద్ధ గాంధీవాది శ్రీ పండిట్ సుందరలాల్ ఈ విధంగా వివరించారు. "కాశీలోగల బెనారస్ సిల్కు పరిశ్రమ 2 వేల సంవత్సరాల నుండి ప్రసిద్ధిగాంచుచున్నది. యీ పరిశ్రమపై ఆధారపడి వున్న 35వేల మగ్గాలలో యీనాడు ఎక్కువ భాగం అమెరికా నుండి సిల్కు బట్టలు, సిల్కు చీరలు, పట్టు చీరలు తయారు చేయడానికి పనికివచ్చే సిల్కు దిగుమతివల్ల మూతబడ్డాయి" యని ఆ వ్యాసంలో వివరించారు. అలాగే ఆంధ్రదేశంలో ప్రసిద్ధిగాంచిన పెద్దాపురం సిల్కు మగ్గాలు కూడ మూలకు నెట్టబడ్డాయి.

చేనేత బట్ట ఎగుమతి సమంజసమే

విదేశ బట్ట దిగుమతివలన దుస్థితి మేమిటో పైన చూశాం! ఎగుమతి నాపడంచేత చేనేత పరిశ్రమ దారుణ స్థితికి ఏలా లోనౌతున్నదో చూదాం. ముఖ్యంగా తమిళ దేశంలో తయారైన బట్టలలో నూటికి 40 వంతులు వైగా విదేశ ఎగుమతి నుద్దేశించే ఉత్పత్తి జరుగుతున్నది. ఆస్ట్రేలియా దేశాలకు, టర్కీకూడా తమిళనాడులో తయారైన లుంగీలు చాలా ఎక్కువగా వెళ్ళేవి. బర్మా, మలయా, ఇండోనేషియా, ఇండో-చైనా దేశాలలో 100కి 40 వంతులు లుంగీలు, యితర రకాలు అతిమరుకగా విడుదల అయ్యేవి. ఈ దేశాలకు 15 వేల మగ్గాలు తయారు చేసిన పట్టువస్త్రాలు ఎగుమతిఅయ్యేవి. అంతేగాక సిలోన్ కార్మికులకు 20 నెంబరు జములు చేతబట్ట ఎగుమతి ప్రవాహంగా నడిచేది. ఎప్పుడైతే మన ప్రభుత్వం ఎగుమతిని ఆపుచేస్తూ ఉత్తరువు చేసిందో వేల చేనేత మగ్గాలు మూతపడి దిక్కుతోచని పస్థితిలో హీనకారాలలో అలమటించిపోయే దుస్థితి ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా కల్పించిందని చెప్పాలి. ఇతర రాష్ట్రాలలోకూడ పరిస్థితి యిలాగే తల్లక్రిందులవుతుంది. ఇతర దేశాలకు ఎగుమతిచేయబడుతుంది తమిళనాడులో చేసిన బట్టఎగుమతి నాపడం వల్ల ఏరకంగా దేశంలోనే అముడుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. తమిళ వస్త్రకుల ఆ బట్టను ఆంధ్రదేశంలోకి ప్రవాహంగా ఎగుమతి చేస్తున్నారు. ఆంధ్రదేశ వస్త్రపరిశ్రమం అసలే నలిగిపోయి లాభేచ్ఛ నడిచే సమస్యస్థితిలో యీ బట్ట బాటిగా రయమైనది. రేపటినాడు నుండి ఒక్కొక్కరకం వచ్చి ఆంధ్రలోగల ఒక్కొక్క రకాన్ని మూలకు

(మిగతా 4వ పేజీలో)

విశాలాంధ్ర

అభయం!

పచ్చారు వెంకటేశ్వర్రావు
"కళాసాహితి"

నిప్పులు చెరిగే మండుటెండలో
కప్పులు కూలే గాలివానలో
శక్తిసంతయును బిర్రుగ పిండుతూ
దేశం పోషణ జేసే రైతా —
పాలుత్రాగె పసిపాపలు మొదలు
కాళ్ళుపడ్డ ముసలవ్వల వరకూ
అలుమగళ్ళూ అహోరాత్రులూ
కష్టంతో, నష్టంతో వస్త్రాల్
సృష్టించే చేనేత శ్రామికా —
ఉలి బాడిత రంపంతోడ
మెలి తిరిగిన మ్రానుల గిరులనే
పడగొట్టి గృహాలు కట్టే
కళా తపస్వీ ఓ వడ్రంగీ —
రెండు కాళ్ళ పశువుల బోలిన
అమాయకత్వపు అంధతనుండి
అ, ఆ మొదలు అన్ని శాస్త్రముల
కరిగించి జీర్ణింపజేసి నవ
జీవన మార్గముచూపే గురువా —
దేశంలో ప్రతిరాష్ట్రంలో
కార్మిక శ్రామిక ప్రజావెల్లువలూ
మధ్య తరగతుల మలుపు బాటలూ
రెక్కలు విరిగే కష్టంచేసీ
మెదడు నీళ్లలా కరిగించేసీ
ఫలితం దక్కక బాధలు పడుతూ
తనువే యిక భారంకాగా
ఆకలి మంటల నాక్రోశిస్తూ
అశువులబాసే అన్నల్లారా —
మీ గుండెల బరిపిడి అరుపులు
పిడుగుల గుర్కిసే ఉరుముల హోరై
మా హృదయాలను మేలుకొలిపినవి
మీ నిరాశ కన్నీటి ధారలో
కలాల ముంచి, కుంచెల తడిపి
మీ విషాద చరిత్రవంతా
చిత్రాను మెరుగక చిత్రిస్తామోయ్
మీ జీవిత సౌఖ్యంకోసం
గర్వకర్తలను సమన్వయిస్తాం
ఇదియే మా అభయం మీకు!
ఇదియే మా అభయం మీకు!!

శాంతి కాంతి

దేవులపల్లి సుబ్బారావు

శాంతికాంతులు
శాంతికాంతులు
చల్ల చల్లని
విశ్వమంతా
పచ్చ పచ్చని
చేమంతి పూతలు
గంగగోవు పాల
పొంగులు...
మూడ పాప
చెంగు చెంగులు!
ఇంద్ర ధనుస్సుల
రంగు రంగులు!!
అల్లదియె అరుణ
సూర్యుని కిరణ
విభవము, మనదు
కనుల దివ్యభోజ్యము
జనుల పైనా సవ్య
రాజ్య ప్రాభవము!
ఇపుడె విచ్చిన
విపుల తోట
కలదు కొరియా
ఎర్రకోట!
అందమైన ఈ నంద
సమ్మకు, ఎవడు
చెప్పుమా అగ్ని రగిల్చెను!
పారిజాతము
సహకరించిన
ఎవడు ఆ సవ
కాసుపుండు?
విశ్వవిభవం తీసి
అర్ధరాత్రిని
నిదురపోయే
పాండవులపైన
పాపల జేయగ
ఎవడు చెప్మా
అగ్ని రగిల్చెను!
... ...
ప్రతి ఊరా మేరుపై
ప్రతివాడూ మీరుపై
నరకాసురుని బట్టు పెట్టగ
నుని నుని తట్టి లేపండి!
తట్టి లేపిన నాడే...
పట్టి గెల్చిన నాడే...
శాంతి కపోతపు
మణిని దొంచుకు,
పారిజాతం భువిని
మొలిపించున్!
శాంతి సౌఖ్యం
ఇలను విలసిల్లున్!

ఉమ్మడిరాష్ట్రంలో ఆంధ్రులకుజరిగే అన్యాయం

మద్రాసు రాష్ట్రంలో పంచవర్ష ప్రణాళిక బండారం

అసెంబ్లీ బడ్జెటు సమావేశ సమీక్ష

ఏప్రిల్ 8 వ తేదీతో సమాప్తమైన మద్రాసు అసెంబ్లీ బడ్జెటు సమావేశంలో ప్రతిపక్షసభ్యులు ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రులకు జరిగే అన్యాయాన్ని ఎత్తిచూపుతూ, పంచవర్ష ప్రణాళిక మద్రాసు రాష్ట్రంలో ఎలా భగ్నమయిందో బహిర్గతం చేస్తూ ప్రజాపాంథలను ప్రకటించడంలో తమ విశ్వరూపాన్ని నెరవేర్చారు. అనేక సమస్యలపై వివిధ రాజకీయ పార్టీలు, గ్రూపులు ఎట్టివైఖరి అవలంబించాయో తెలియజేస్తూ యీ వ్యాసం వ్రాయబడింది.

రచన: శ్రీ మోటూరి హనుమంతరావు

మార్చి 7వ తేదీన ప్రారంభమైన మద్రాసు అసెంబ్లీ బడ్జెటు సమావేశం ఏప్రిల్ 8 వ తేదీతో సమాప్తమైంది.

శాసనసభ్యులందరి మనస్సుల్లోనూ, ఆంధ్రరాష్ట్రం విడిపోయిందనే గోరని పనిచేస్తూ వచ్చింది. స్వాతంత్ర్యానికే పరమార్థంగా పరిగణించే పెద్దమనుష్యులు ధనికస్వాంధ్రరాష్ట్రంలోను, విడిపోయిన మద్రాసులోను ఏయే స్థానాలలో ఉంటూనూ అనే ఆలోచనలలో, మంతనాలలో మునిగి యున్నారు. ఎప్పుడూ ఏదోక పెరవాటున తన నిజ స్వరూపాన్ని దాచుకోజూచే రాజాజీ ప్రభుత్వం యీసారి ఆయిన దానికీ కానుగానికీ ఆంధ్రరాష్ట్ర విభజనను అడ్డం పెడుతూవచ్చింది. ఇన్నాళ్లుగా పటుతరంగా ప్రతిఘటిస్తూవచ్చిన ఐక్య ప్రజాతంత్ర సంఘటనకు ప్రజా-సోషలిస్టులు వెన్నుపోటు పొడవటంలో ఎప్పుడేమౌతుందోనే ఉద్రిక్తత సమావేశంలో నన్నగిరింది. ఈ రెండు పార్టీల సమావేశం కొంత నీరసంగా జరిగిందని చెప్పుకోతప్పదు.

అయినప్పటికీ ఐక్య ప్రజాతంత్ర సంఘటన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న కమ్యూనిస్టులు, కొందరు స్వతంత్రులు మొక్కవోని పట్టుదలతో ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతిఘటిస్తూనే వచ్చారు. బడ్జెటు బండారాన్ని బట్టబయలు చేశారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాన్ని తరోనిమంప చేశారుకూడా.

బడ్జెటులోని బండారం

'53 - 54 సంవత్సరానికి రివిన్యూ బడ్జెటులో నామకః 20 వేల రూపాయలు మిగులు చూపించబడినది. కాని వాస్తవంలో ప్రభుత్వ ఆర్థిక స్థితి దివాళాతీసేటట్లు ఉన్నది. 1950 ఏప్రిల్ ఒకటవ తేదీన రొట్టంగాగాని, సెక్యూరిటీ ధనంగాగాని 33⅓ కోట్ల రూపాయల రివిన్యూ నిల్వధనం వున్నది. ఈ ఏప్రిల్ ఒకటవ తేదీ 8 కోట్ల 19 లక్షల రూపాల లోటుతో ప్రారంభమైనది. ఇదిగాక కేంద్ర ప్రభుత్వానికి 10 కోట్ల 12 లక్షలు, ఇతరులకు 3 కోట్ల 6 లక్షలు బాకీ ఉన్నది. అంటే ఉన్న 33⅓ కోట్ల నిల్వ ఖర్చు అయిపోగా 22 కోట్ల 37 లక్షల వరకు లోటుతో యీ ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనదని స్పష్టం. పెట్టుబడి పెట్టిన ప్రాజెక్టులు ఇంకా అక్కరకు రాలేదు. ఖర్చు దశలోనే ఉన్నాయి. మన మద్రాసుకు సంబంధించినంత వరకు పంచవర్ష ప్రణాళిక భగ్నమైనదని బడ్జెట్ లెక్కలే రుజువు చేస్తున్నాయి.

మద్రాసు రాజధానిలో ఈ ప్రణాళిక ప్రకారం 5 సంవత్సరాల్లో ఇరిగేషన, ఎలక్ట్రిసిటీలపై రు. 85 కోట్లు, సంఘసేవా కార్యక్రమాలపై 56 కోట్లు మొత్తం 141 కోట్లు ఖర్చుపెట్టాలి. సగటున ఏటా 28 కోట్లు ఖర్చుపెట్టాలి. ఈ ప్రణాళిక ప్రారంభమై రెండేండ్లయింది. మొదటి సంవత్సరం 27 కోట్లు రెండవ సంవత్సరం 29 కోట్లు అస్సోపాస్సోచేసి ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరానికి 25 కోట్లు మాత్రం ఖర్చుపెట్టాలని ప్లాను చేశారు. ఇందుకుగాను ప్రభుత్వ అంచనాల ప్రకారం, బాకీలు వసూలై ప్రభుత్వ పరిశ్రమలు అనుకున్న పద్ధతిని లాభం సంపాదిస్తే యీ బాపతు అంతా కలుపుకుంటే 8 కోట్ల 77 లక్షలు వనరు కనబడుతోంది. మిగిలిన 16 కోట్ల 23 లక్షల లోటులో 5 కోట్లువరకు మార్కెట్టులో ముట్టెత్తవచ్చని, మిగతాది కేంద్ర ప్రభుత్వం అప్పుగా యివ్వకపోతుందా అని మద్రాసు ప్రభుత్వం అందనాలేస్తోంది. ఈ అయితే గియితే లన్ని జరిగేవా చచ్చేవా! అని భయపడే ఆర్థిక మంత్రి సుబ్రహ్మణ్యంగారు "మన రాజధానికి సంబంధించినంత వరకు యీ జాతీయ ప్రణాళిక భగ్నమైనట్లు కనబడుతోందని" అంగీకరించారు.

ఆంధ్రులకు జరిగే అన్యాయం

1950 లోనే విభజన జరిగినట్లయితే 10 కోట్ల రిజర్వు ఫండుతో ఆంధ్ర ప్రభుత్వం ఆరంభమై యుండేది. ఈ రోజు పుట్టేడు అప్పుతో ప్రారంభోత్సవం జరుపుకోవాలి.

ఎలక్ట్రిసిటీవిషయంలో ఆంధ్రదేశానికిఅంతులేనిఅన్యాయంజరిగింది.ఇప్పటికి 10 - 20 సంవత్సరాల నుండి తమిళనాడులో ఎక్కువ ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేసే 3 హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. మనకు 1939 లో మొదటి థర్మల్ స్టేషను ప్రారంభమైనది. మాచ్‌ఖండు, తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములు ఇప్పటి వరకు పూర్తికాలేదు.

ఇంతవరకు ఖర్చుపెట్టిన 4½ కోట్ల రూపాయలలో ఆంధ్రకు ఖర్చుపెట్టిం(మాచ్‌ఖండ్ ఖర్చుంతాను, తుంగభద్ర సగం ఖర్చు వేసుకుంటే) 11½ కోట్లు మాత్రమే. జనాభా లెఖ్కల ప్రకారం అయితే కనీసం 17½ కోట్లు మనకు ఖర్చుపెట్టి యుండవలసిం.

ఈ సంవత్సర కాలంలో రాజాజీ మంత్రివర్గం ఒక ఎస్టిమేట్ వేసుకుంది. నిరుడు, ఈ యేడు బడ్జెటు అంచనాలు చూస్తే రూబుగానే కనపడతాయి. కాని పని జరిగే దాంట్లో మాత్రం ఆంధ్రలో పనులు దురుకుగా జరగవు. తమిళవాడులో అంచనాలకు మించి ఖర్చయ్యే పనులు జరుగుతుంటాయి. ఎలక్ట్రిసిటీనే ఉదాహరణగా తీసుకుంటే, 1952 - 53 సంవత్సరానికి ఆంధ్రలో అంచనా వేసిన 347 లక్షలకు 290 లక్షలు మాత్రమే (57 లక్షలు తక్కువ) ఖర్చు చేసినట్లు రికార్డు అంచనా తెలియజేస్తోంది. మిగతా చోట్ల అంచనా 451 లక్షలు అయితే, ఖర్చు 510 లక్షల దాకా (59 లక్షలు అదనం) దేరింది. ఇదేమిటని గడించి అడిగితే, పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి ఒకవైపు అది నిర్లక్ష్యతకు మని అంటూనే రెండవవైపు అనివార్యంగా అక్కడ అదనపు యింత్రాలు తెప్పించవలసి వచ్చిందని సమర్థించుకున్నాడు.

ఇరిగేషన్ సౌకర్యాల విషయం చూచినా యిదే అన్యాయం గోచరిస్తుంది. 1950నాటికి తెలుగు ప్రాజక్టుల వల్ల 31 కోట్ల ఆదాయం వచ్చినదని 12 కోట్లు మాత్రమే ఆంధ్ర ప్రాజెక్టుల కొరకు వినియోగించటం జరిగింది. ఇక విద్యానిమయంలో, మనకున్న ఒక్క ఆంధ్రయూనివర్సిటీ లోటు బడ్జెట్తో, దయనీయ స్థితిలో ఉన్నది. మద్రాసు అన్నామలై యూనివర్సిటీలకు సాలీనా రెండు 8 లక్షల చొప్పున గ్రాంటు యిస్తున్న ప్రభుత్వానికి ఆంధ్ర యూనివర్సిటీకి 4 లక్షలైన యివ్వటానికి చేతులురాకుండా ఉన్నాయి. అదేమని అడిగితే, మన యూనివర్సిటీ మంత్రి కృష్ణారావుగారు స్పష్టంగా సమాధానం యివ్వలేకపోయారు.

ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధి విషయంలోనూ యిదే దృశ్యం. 46-47నుండి ఇప్పటివరకు ప్రభుత్వం ఖర్చుపెట్టిన 240 లక్షల రూపాయల్లో ఆంధ్ర పరిశ్రమలకు ఖర్చుపెట్టింది 28½ లక్షలు మాత్రమే. 52-53 లో పెట్టుబడి ఖాతాలో 2 లక్షలు ఆంధ్రలో ఖర్చు పెడితే 20 లక్షలు మీతా చొప్పున ఖర్చుపెట్టారు. చేనేత సహకార సంఘాలకు 52-53 సంవత్సరంలో 6 లక్షలు అధ్యయిస్తే ఆంధ్రలోని సంఘాలకు యిచ్చినది 60 వేలు మాత్రమే.

విలుపురం రోడ్లవిషయంలో కూడా మనకు అన్యాయమే జరిగింది. మిగతా రాష్ట్రంలో 250 వైళ్ళ సిమెంటు లోడ్లు ఉంటే మనవున్నది అందులో నాల్గవవంతు 87 వైళ్ళు మాత్రమే. వారికి 1340 వైళ్ళ తారురోడ్లు పుంటే మనకున్నది 279 వైళ్ళు (రెండు వంతు) మాత్రమే.

పుండ్లపై కారంజల్లినట్లు, లడ్డులు లెక్కలు యివ్వటంలో రాజాజీ మంత్రివర్గం ఎప్పుడూ వంతటనీ మిగతా రాష్ట్రంతో కలుపుకొని, తుంగభద్రప్రాజెక్టు ఖర్చులుమాత్రం పూర్తిగా మనవిగా పేర్కొని లెక్కలు చూపింది. పైపెచ్చు ఆంధ్రరాష్ట్రం లోటురాష్ట్రమని అంకెలుదించింది. (ఇందులోగల కుతంత్రాలను గురించి లోగడ వ్యాసాలువచ్చాయి) ఈ కుటిలత్వాన్ని ఆంధ్ర కమ్యూనిస్టు శాసనసభ్యులు, ప్రజాతంత్ర సంఘటన సభ్యులు బట్టబయలు చేశారు.

మొత్తం బడ్జెటు అంచనాలలో ఆరు మాసాలకు ఖర్చు చేసుకునేందుకుగాను సగం బడ్జెటు ప్యాసు చేయించుకున్నారు. మిగతా అర్థసంవత్సరపు బడ్జెటు బహుశా విస్తృత శాసనసభలు చర్చించుకోవలసి యుంటుంది.

బడ్జెటు చర్చలఅనంతరం ముఖ్యంగా చర్చకు వచ్చినది జిల్లాబోర్డుల సమస్య. '52 డిసెంబరునుండి 53 డిసెంబరు వరకు జిల్లా బోర్డుల జీవితం పొడిగించాలని మొదట (డిసెంబరులో) రాజాజీ ప్రయత్నించాడు. ప్రతిపక్షం తీవ్రంగా ప్రతిఘటించినందున దిగివచ్చి 52 జూలై 1 లోగా ఎన్నికలు జరుపుతానని ఆరు నెలల పొడిగింపుపొందాడు. ఆవ్యాపారానికి, తీర్మానానికి భిన్నంగా మళ్ళీ యిప్పుడు ఆంధ్రరాష్ట్ర విభజన అడ్డు వచ్చిందనే సాకుతో ఎన్నికలు అసలే ఎత్తివేయటానికి పూనుకోవాడు. ప్రస్తుతమున్న జిల్లా బోర్డుల జీవితాన్ని పొడిగించాలని ఒక అనధికార తీర్మానాన్ని, స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఒక అధికార బిల్లును రంగం మీదకు తెచ్చాడు. ఎన్నికలు జరపటమా లేదా అనే సమస్యను పెడదారిని పట్టించి, ఈ బోర్డులే కొనసాగాలా? లేక స్పెషల్ ఆఫీసర్లను నియమించాలా? అనే సమస్యను ముందుకు తెచ్చి, ఇందులో ఏది కావాలో కోరుకోమన్నాడు అసెంబ్లీని.

ప్రతిపక్షం ఈ వలలో పడకుండా రెండింటినీ తీవ్రంగా ఎదిరించి, లోగడ అనుకున్న ప్రకారం ఎన్నికలు జరుపమన్నది. జిల్లా బోర్డు అధికారాలను ప్రజలకు వ్యతిరేకంగా చేతిలోకి కూర్చున్న కాంగ్రెసువాదులు అత్యధిక సంఖ్యాకులుగా మొదటి తీర్మానాన్ని బలపరచారు. కొద్దిమంది కాంగ్రెసువాదులు, ఇతర పక్షాలవారు కలసి ఆ తీర్మానాన్ని ఓడించారు. అధికార బిల్లు సహితం ఓడిపోవటం అంటూవస్తే వెంటనే ఎన్నికలు పెట్టాలి. కనుక గాంధరాపని రాజాజీ రాజీనామా ఇస్తానని ఒత్తిడి తెచ్చినన బిల్లు కనుకూలంగా ఓట్లు సంపాదించాడు. మొదటి తీర్మానంపై ఓటింగుకు స్వేచ్ఛనిచ్చినరాజాజీ స్పెషల్ ఆఫీసర్ల నియామకంపై పార్టీ శిక్షణ అమలు జరిపి ఓట్లు సాధించాడు. ప్రభుత్వ బిల్లును నెగ్గించుకున్నాడు. అయితే ప్రతిపక్ష ప్రతిఘటనను కొంతవరకు గుర్తించి స్పెషల్ ఆఫీసర్ల పాలనకు 54 మార్చి 31 వరకు కాలపరిమితి పెట్టడానికి అంగీకరించాడు.

పొగాకు పన్ను

ప్రతిఅభివృద్ధి ప్రణాళికను రాష్ట్ర విభజన పేరుతో వాయిదా వేసి ప్రభుత్వం పొగాకుపన్ను వేయటానికి మాత్రం సంసిద్ధమైనది. నెల రోజులు సమావేశంతరువాత సభ్యులు విసుగెత్తి ఎప్పుడు కొంపకు చేరదామా అని అనుకుంటున్న సమయాన యీ బిల్లు ప్రవేశపెట్టాడు. కాలవ్యయభి యివ్వమని, సెలక్టు కమిటీనివేసి వదలమని ఎంత వాదించినా వినక ప్రభుత్వం మొండిపట్టుపట్టింది.

పైతులు పండించే పొగాకుకు కనీసధర గ్యారంటీ లేకుండా యీ పొగాన్ని పైతులపై పెట్టుతారని, కానీ లోపు సిగరెట్టును, చేడ లోపు చుట్ట నమిలే పొగాకును పన్ను భారంనుండి మినహాయించి నప్పటికీ యింకా మధ్యతరగతివారు తాగే సిగరెట్లపై పన్నుభారం పడుతుందని పొగాకుపై యిప్పటికీ కేంద్రప్రభుత్వపు పన్ను ఉన్నదని ప్రతిపక్షంవారు యీ బిల్లును ఎదిరించటం జరిగింది. చివరకు ఆర్థణాలోపు సిగరెట్లపై నూరింట 10 వంతులు, మూడు కానుల ఖరీదులోపు సిగరెట్లను 20 వంతులు మాత్రం వేసి పన్ను భారం కొంతవరకు తగ్గించటానికి ప్రభుత్వం అంగీకరించింది.

కృష్ణా ఆనకట్ట, ప్రాజెక్టులు

ఎంతో బాలంగా వాయిదా వేసి కమ్యూనిస్టు సభ్యులు వత్తిడిచేస్తే విధిలేక ఈసారి 2 గంటలసేపు కృష్ణ ఆనకట్ట ఎంక్వయిరీ కమిటీ రిపోర్టును ప్రభుత్వంచర్చకు పెట్టింది. ఆనకట్ట మరమ్మతులను నిర్లక్ష్యం చేసినందుకు సంజాయిషీ అడుగుకోవలసియున్న శ్రీ ఇంజనీరు నే ఎంక్వయిరీ కమిటీ సభ్యునిగా వేసినందుకు ప్రభుత్వచర్యను ప్రతిపక్షం వారు ఖండించారు. ఆనకట్ట పాత్రమూ స్థితి తక్షణం రిపేరు అవుసరమని స్పష్టంగా వున్నాకూ ప్రభుత్వం లెక్కపెట్టలేదు. మే వరదలలో గండ్లుపడినప్పుడుకూడా ప్రభుత్వం మేల్కొనలేదు. రోడ్ రిజర్వు లేటరు నిర్మాణం జరగకపోతే ఆనకట్ట ప్రమాదమనుండి బయటపడదని శ్రీ ఇంజనీరు చెప్పినను ఈసంవత్సరమే పని ప్రారంభించటానికి ప్రభుత్వం ఆతురత చూపలేదు. కరప్షాంజెమ్సుతో కాలయాపనచేసింది. ఈ సేనారోపణలకు ఉక్కిరిబిక్కిరయిన మంత్రి రంగారెడ్డి సమాధానాలవలన బుజువు అయింది.

ఇతర సమస్యలు

ఇవేగాక ముఖ్యంగా చర్చకు వచ్చినవి రాజ్యాంగపు రెండవ సవరణ బిల్లు, మలబార్ కౌలుదారుచట్ట సవరణ బిల్లు, దక్షిణార్కాటు బోగ్గుగనుల బిల్లు మొదలైనవి.

రాజ్యాంగపు రెండవ సవరణ బిల్లును పార్లమెంటు కాంగ్రెసు పార్టీ మెజారిటీతో స్యాసుచేయించుకున్నారు. రాష్ట్ర శాసనసభల అనుమతికూడా అవుసరం గనుక శాసనసభలో యిది చర్చకు వచ్చింది. ప్రతిపక్షం ప్రతిఘటించినను ఆమోదంపొందింది. ఈసవరణవల్ల ప్రతి 7½ లక్షల లోపు జనాభాకు ఒక పార్లమెంటు ఉండాలనే సీనియటు మం రద్దవుతుంది. ఆధ్యాత్మవర్గంలో నున్న పార్టీ కనుకూలంగా యీ నియోజక వర్గాలను విస్తృతపరచటానికి యిది దోహదిస్తుంది.

మలబార్ కౌలుదారీ చట్ట సవరణ బిల్లు కౌలుదారులకూ రైతులకూకూడా హానికరమైనదనీ భూస్వాములకు మాత్రమే రక్షణ యిస్తుందనీ మలబార్ శాసనసభ్యులలో కాంగ్రెసు లీగు భూస్వాములు మినహా మిగతావారంతా (ఒక కాంగ్రెసు శాసనసభ్యునితోసహా) ఎదిరించారు. చివరకు సెలక్టు కమిటీ సిఫార్సుకు వదలివేయబడ్డది.

లోపభూయిష్టమైన ప్రభుత్వ విధానాలను బయటపెట్టే సమస్యలు మరికొన్ని బడ్జెటుపైన, గవర్నరు ఉపన్యాసంపైన జరిగిన సాధారణ చర్చల్లోను, ప్రశ్నలకాలంలోను ముందుకు వచ్చాయి. రాయలసీమ కరువు పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తున్నందుకు ప్రభుత్వ చర్యను పలువురు సభ్యులనిగ్గదీసారు. వెలుతురుండగానే ఇల్లు చక్కబెట్టుకున్నట్లు, ఆంధ్ర జిల్లాలనుండి ధాన్యం అతితంగా దక్షిణాదికి తరలించుచుపోతున్నందుకు, పంచే జిల్లాలలోనే ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం కలిగించినందుకు తీవ్రంగా విమర్శించారు. దీర్ఘకాలంగా పేదలు పాలుచేస్తున్న బంజు, పోరంబోకు భూములను మార్కెటు విలువకు అమ్ముతామనీ, వేలంవేస్తామనీ చెప్పే ప్రభుత్వవిధానాన్ని అనేకసందర్భాలలో దుయ్యబట్టటం జరిగింది. రాజగోపాలాచారిగారివాద స్తమేగాని, మద్యపానని షేధం అమలు సక్రమంగా లేదని అందరికీ తెలుసు. కనీసం మొదటి సెట్టుగా ఎసెంబ్లీ భవనం ముందు తెరిచిన తీపికల్లులాంటి దానినైనా అన్నిచోట్లా అనుమతి యివ్వమని సభ్యులు కోరారు.

రిక్రైంచి మెంటు కు బలి అవుతున్న కార్మికుల, పస్తులపాలవుతున్న చేనేతపారిశ్రామికుల దీనావస్థలు, ఎస్. టి. ఓల ఇబ్బందులు చర్చించ బడ్డాయి. జిల్లాబోర్డులకర్లుపరిపాలనలోఉపాధ్యాయుల అవస్థలు పేర్కొన బడ్డాయి.

కాంగ్రెసులో అంతర్గత సంక్షోభం

కౌన్సిలు ఎన్నికల్లో గందరగోళం

ఓట్ల సంఖ్యతో చూస్తే కాంగ్రెసు ప్రభుత్వపు స్థితి లోగడ సమావేశాల్లో కంటే స్థిమితంగా ఉన్నట్లు కనపడుతుంది. కాని వాస్తవంలో కాంగ్రెసు పార్టీ అంతర్గత సంక్షోభంలో ఉంది. విభజన అయిన మరునాడే ఆచార్యుల వారు సెలవు పుచ్చుకోవలసి వస్తుందని వినికిడి. రాజాజీ సంజీవరెడ్డి తగాయిదాలతో ఆంధ్ర కాంగ్రెసువాదులే రాజాజీని ఎదిరించి మాట్లాడారు. భాషా ప్రయుక్తరాష్ట్రాల విభజన "ఆటవిక సిద్ధాంతం" అని ఆయనంటూంటే అది చక్కని ప్రజాస్వామిక వాంఛ అని మరొక తెలుగుమంత్రి సమాధానం చెప్పుకున్నాడు. శంకరరెడ్డిపై ఆయన పందెంగాచి ఆంధ్ర రాజకీయాలలో జోక్యం పుచ్చుకోవాలనుకుంటే అదీ తల్లక్రిందులైయింది. కౌన్సిలు ఎలక్షన్‌లలో కనీసం 24 గురు కాంగ్రెసు శాసన సభ్యులు పార్టీ ఆదేశానుసారం ఓటు చేయకపోయినందున యిద్దరు కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయారు. ఏమీ అనలేక నోరు మూసుకు కూర్చున్నది కాంగ్రెసుపార్టీ. జిల్లాబోర్డుల సమస్యపై సహితం భిన్నాభిప్రాయాలతో చికాకు పడిపోయింది అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ.

ఇతరపార్టీల స్థితి

ప్రజాతంత్ర సంఘటనలోచేరి కాంగ్రెసేతర పార్టీలు, వ్యక్తులు దిక్కుమాలిన్నవారవై సముద్రంలో కొట్టుకుంటున్నారు. ఎన్నికల అనంతరం కొత్తదనం తగ్గినవెంటనే ప్రజలతో వారి లింకులు తెగిపోయాయి. ప్రజాస్వామిక కార్యక్రమంపై నికరంగా నిలవగలశక్తి క్షీణించి ఊగిసలాటల్లోను, పదవుల ప్రాకులాటల్లోను, కాంగ్రెసు సంపర్కంలోనూ మునిగి తేలుతున్నారని ఈ సమావేశం విదితం చేసింది. కొన్ని సందర్భాలలో కృషికార్ లోక్ పార్టీ నాయకుల మాటలు కోటలుదాటాయి. చేతలుమాత్రం కాంగ్రెసుగడపైనా దాటలేదు. ప్రజాతంత్ర సంఘటనలుండి బయటికిపోవటంతో టాయిలర్సుపార్టీ వెన్నెముక విరిగిపోయింది. తీవ్రసమస్య లన్నింటిపట్లా కాంగ్రెసుతోనే అది ఓటు చేసింది. "ఎటూగాని స్వతంత్రులు" కాంగ్రెసుతోకలిసి కేముడివేసుకున్నారు. ఈమధ్యనే ప్రజాసోషలిస్టులనుండి వేరుగాపోయి ఆరుగురితో ఏర్పడిన పార్టీకి అవకాశవాదం మినహా ఒక ఉమ్మడి ఆశయంగాని, సిద్ధాంతంగాని ఉన్నట్లు కానరాలేదు. (జిల్లాబోర్డు సమస్యపై తలొక విధంగా ఓటు చేశారు.) ప్రజాసోషలిస్టులకు ఇంతవరకు ఒకదారి దొరికినట్లు కనపడదు. నాయకః ప్రతిపక్షంగానే ఓటు చేసినవు చేతల్లో పట్టుదలగాని (ఓటింగు సందర్భంలో) వాదనలో పసగాని కనపడదు.

కాగా కాంగ్రెసు ప్రభుత్వపు ప్రజావ్యతిరేక విధానాలను అడుగడుగునా ప్రతిఘటించినది, ప్రతిపక్షంగా వ్యవహరించినది, ప్రజాతంత్ర సంఘటనలోని కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్రులు మొదలుగాగల మిత్రులు మాత్రమే. కమ్యూనిస్టుపార్టీ ఈ ప్రతిపక్షానికి వెన్నెముకగా పనిచేసింది. అన్ని ముఖ్యసమస్యల పట్ల ఈ విషయం స్పష్టంగా వెల్లడి అయింది. జిల్లాబోర్డుల సమస్యలోను, పొగాకు పన్ను విధానంలోను కొన్ని మార్పులను సాధించటానికి ప్రతిపక్షపు కృషే కారణం. ఆంధ్రకు జరిగిన అన్యాయాన్ని వెల్లడిచేస్తూ, ఆంధ్ర రాజకీయాల్లో రాజాజీ తలమార్పుటాన్ని ఎదిరించినది యీ ప్రతిపక్షమే.

నికరమైన ఆశయం, నిర్ణీత కార్యక్రమం లేని శాసనసభా పార్టీల, సభ్యుల ప్రవర్తనను ప్రజలు కనిపెట్టియుండాలి. ప్రజల్ని అంటిపెట్టుకొని ప్రజాస్వామిక కార్యక్రమంకొరకు నిర్విరామ కృషి సాగించేవారో ప్రజలు పరిశీలించాలి. విమర్శన్నే ఈ నెలలో జిల్లాబోర్డులుసమావేశం పెట్టుకుంటోంది.

చేనేత శ్రామికుల దుర్భర స్థితి

(3 వ పేజీ తరువాయి)

నెట్టుకున్నది. తూర్పు గోదావరి జిల్లాలో గంగుంటలు ప్రసిద్ధిగా నేస్తారు. ఇప్పుడు దీని విడుదల మందగించింది. పై రెండు సమస్యలను ప్రభుత్వం ఎంత త్వరగా పరిష్కరించడానికి బాధ్యతవహించి పూనుకుంటుందో అంత త్వరగా చేనేత పరిశ్రమ మనుగడకు మార్గం సుగమం చేస్తుంది. ఎగుమతి పోకార్యాలను కలిగించడం వలన తమిళనాడులో గల లక్షల చేనేత మగ్గాలకు జీవనాధారం కలుగుతుంది. తద్వారా యథావిధిగా ఇతర జిల్లాలతో వస్తుక సంబంధాలు దృఢమౌతాయి. దేశంలో ఒక ప్రాంతానికి వేరొక ప్రాంతానికి పోటీలు సన్నగిల్లుతాయి: విదేశీ దిగుమతి నాపడంవల్ల మూలకు నెట్టబడిన బెనారస్, పెద్దాపురం సిల్కుమగ్గాలు, అలాగే యితర రకాల చేనేతమగ్గాలకు జీవనాధారం యేర్పడి పరిస్థితులు కొంచెం కుదుట పడుతుందనడంలో సందేహంలేదు.

అలాగే పాకిస్తాన్-ఇండియాలుతిరిగి రాజకీయ సంబంధాలు యేర్పర్చుకోవాల్సిన అవసరం, బాధ్యత ఉంది. దాని ఫలితంగా చితికిపోతున్న చేనేత పరిశ్రమకు ముఖ్యంగా రెండు విధాలుగా లాభకరం కలుగుతుంది. (1) పాకిస్తాన్ నుండి ప్రత్తి తక్కువధరకు లభిస్తుంది. తద్వారా నూలుధరలు తగ్గుతాయి.

(2) పూర్వంలాగ చేనేతలుంగీలు, యితర రకాలకు పెద్దమార్కెట్ లభిస్తుంది. అంతేగాకుండా చేనేత పరిశ్రమకు సహాయార్థంగా ఇండియా యితరదేశాలతో పెట్టుకుంటున్న వర్తక ఒడంబడికలలో చేనేత బట్టకు 100 కి యింత వంతును తీసుకోవాలని విధిగా యేర్పర్చడంద్వారా నకనకలాడిపోతున్న చేనేతవారిని బ్రతికించగలం.

ప్రజల కొలుగోలుశక్తి పెంచాలి

వీటికితోడు దేశంలోగల అన్ని వృత్తులు - పరిశ్రమలు-సజీవంగా మనగలగాలంటేను, ఆ పరిశ్రమలపై బ్రతుకుతున్న కార్మికులు నిరుద్యోగంతోనూ హాహాకారాలతోనూ గాకుండ మనుష్యులుగ జీవించాలంటేనూ ప్రజానీకంయొక్క కొనుగోలుశక్తిని పెంచాలి. యీ మూలమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించడానికి పూనికచూపడం పైనే ఏ పరిశ్రమైనా నిలబడటమా-నశించటమా అన్నది ఆధారపడియుంటుంది.

అంటే చేత ప్రభుత్వం చేనేతయెడల ఒక నిర్దిష్టమైన పద్ధతి నవలంభించివలసి వుంటుంది. నవవైనాలో యీసమస్యను పరిష్కరించినట్లుగా మిల్లుబట్టకు చేనేత బట్టకు మధ్య పోటీ ఏర్పడకుండా జాతీయ ఆర్థికరంగంలో దేనిస్థానం దానికి నిర్ణయించి, అక్కచెల్లెండ్ర సమర్వవృద్ధితో యీసమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలి. ఆవిధంగా రెండు పరిశ్రమలను సమన్వయంచేసే విధానం అవలంబించినప్పుడే యీపరిశ్రమపై ఆధారపడి జీవించే కోట్లకొలది చేనేతవారు నిరుద్యోగానికి గురిగాకుండా రక్షింపబడతారు.

గనుక చితికిపోతున్న చేనేతపరిశ్రమకు రక్షణగా పైసూచనలతో తగు చర్యలు కేంద్రప్రభుత్వం వెంటనే తీసుకొని కార్యాచరణవలసిందిగా తీవ్రాందోళన సల్పాలి. చేనేత పారిశ్రామికులంతా ఐకమత్యంతో పోరాడాలి.

ఫాసిస్టు, అభివృద్ధివిరోధక శక్తులబంటు

అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ రాజకీయ జీవితం

అమెరికా విదేశాంగశాఖ మంత్రి జాన్ ఫోస్టర్ డల్లెస్, నేనెల మధ్యకాలంలో ఇండియాకు వస్తున్నాడు. శాంతి కాముక ప్రజలందరూ డల్లెస్ రాకపట్ల ఆందోళన చెందుతున్నారు. ఈసందర్భంలో డల్లెస్‌యొక్క రాజకీయజీవితాన్ని గురించిన కొన్ని విషయాలు తెలుసుకోవటం అవసరం.

1920 - 30 సంవత్సరాల మధ్య, అంతర్జాతీయ నికెల్ కంపెనీ కార్యవర్గంలో డల్లెస్ సభ్యుడుగా ఉంటూ ఆ సంస్థకు ప్రధాన లాయరుగా ఉండేవాడు. ఈ సంస్థ 1937 లో, జర్మనీలోని ఐ. జి. ఫార్బెన్ కంపెనీతో ఒక ఒడంబడిక చేసుకొని, ఆ దేశానికి యుద్ధావసర వస్తువైన నికెల్ సరఫరా చేసింది. ఈ సంస్థ సహాయంతో హిట్లరు జర్మనీలో అధికారం స్వీకరించాడు.

1933 లో డల్లెస్, రాక్ ఫెల్లర్ ఆధ్వర్యాన నడిచే కొన్ని బాంకుల తరఫున జర్మనీకి వెళ్ళి, అక్కడ బాంకులతో కొన్ని ఒడంబడికలు చేసుకు వచ్చాడు. ఈ ఒడంబడికలవల్ల నాజీ పార్టీకి చాలా లాభం కలిగింది.

1939 మార్చి 22 న ఒక ఉపన్యాసం ఇస్తూ డల్లెస్ ఇలా అన్నాడు:

"జర్మనీ, ఇటలీ, జపానులు అమెరికా సైన్ద దాడిచేస్తాయని భావించటం శుద్ధ తెలివి తక్కువ. ఈ దేశ ప్రజలు చాలా ఉత్సాహం, పట్టుదల కలవారు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోగల సామర్థ్యం వీరికి ఉంది." నాజీ పార్టీ పట్ల డల్లెస్‌కు గల సానుభూతి యాదృచ్ఛికంగా కలిగింది కాదు.

నాజీల తరఫున వకాల్తా

యుద్ధకాలంలో డల్లెస్ యూజనూన్యాన పనిచేసిన లా యర్ల కమిటీ ఫ్రాంకో స్పెయిన్ తరఫున హిట్లరుతో రాజీపడ్డ విచీ విద్రోహుల తరఫున అనేక సందర్భాలలో అంతర్జాతీయ కోర్టులలో వాదించారు.

1940 అమెరికా ప్రభుత్వం ఒక నాజీ కుట్రదారుని అరెస్టు చేసింది. హిట్లరుకు అమెరికాలో సహాయం సంపాదించేందుకు యీ కుట్రదారుడు ప్రయత్నించాడు. ఈ నాజీ కుట్రదారుని తరఫున డల్లెస్ స్వయంగా వాదించాడు. ఆ రోజులలో, సైము, వైపు మొదలైన అభివృద్ధివిరోధక పత్రికలు డల్లెస్‌ను ఎక్కువగా అభిమానించినవి. రిపబ్లికన్ పార్టీ నాయకులలో ఒకడుగా! ఆ సందర్భంలోనే ఆ పత్రికలన్నీ డల్లెస్‌ను పైకెత్తినవి.

యుద్ధానంతరకాలంలో, జపానుతో అమెరికా ప్రత్యేకశాంతిసంధిచేసుకోవటంలోను; జర్మనీ పునరాయుధీకరణ విషయంలోను, కొరియా యుద్ధ విషయంలోనూ డల్లెస్ ప్రధాన పాత్ర వహించిన విషయం సాధారణ కులకు విదితమే. పశ్చిమ జర్మనీలో అమెరికన్ సేనాని జనరల్ లూసియస్ క్లే డల్లెస్‌కు స్నేహితుడు, ఆప్తుడు, అతని సహాయంతో, మిగతా యూరపు దేశాలన్నిటినీ, దివాలాతీయించి, పశ్చిమ జర్మనలో, యుద్ధ పరిశ్రమలను నిర్మించుటలో డల్లెస్ కృషిచేసాడు.

ఆసియాపై యు

అమెరికన్ సహాయానికై ఫ్రెంచిప్రభుత్వపు దేవురింపు

ప్రజాతంత్ర శక్తులపైదాడి - దేశస్వాతంత్ర్యానికి తలపెట్టిన ద్రోహం

ఫ్రాంసులో మార్చినెల రెండో వారంనుంచి జరుగుతూన్న అనేక ఘటనలు ఆ దేశంలోని రాజకీయపరిస్థితులు, ఆర్థికపరిస్థితులు ఎంతో క్లిష్ట దశకు వచ్చాయని స్పష్టపరుస్తున్నాయి.

అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ఆహ్వానం (ఆజ్ఞల) మీద ఫ్రెంచి ప్రధాని రెనెమేయరు, మరికొందరు మంత్రులూ మార్చి 24 వ తేదీన వాషింగ్టనుకు ప్రయాణమయ్యారు.

వారు బయలుదేరేటందుకు కొద్ది గంటలక్రితమే పారిస్‌లో అనేక ప్రదేశాలలో సోదాలుజరిగి, సుప్రసిద్ధ ప్రజానాయకులు పెక్కుమంది అరస్టయ్యారు. ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'లా హ్యూమనైట్' ప్రధాన సంపాదకులు ఆంద్రీస్టీ, జనరల్ కన్ఫెడరేషన్ ఆఫ్ లేబరు(సి.జి.టి.) కార్యదర్శి లూసీ మోలినో, అమాల్గమేటెడ్ ట్రేడ్ యూనియన్ల సీనీ జిల్లా కార్యదర్శి ఆంద్రీటూవేలను అరెస్టు చేశారు. సి. జి. టి. ప్రధానకార్యదర్శి పైనా, సి. జి. టి. యువజనశాఖాధ్యక్షునిపైనా వారంటు స్పష్టంగారు. కార్మిక సంఘాల కార్యకర్తల యిండ్లన్నింటిపైనా దాడులుచేశారు.

రెండోవేపున ఆ దేశసమయంలో ఫ్రెంచి పార్లమెంటును అదిరించి, బెదరించీ, 8 నేల కోట్ల ఫ్రాంకులను ప్రభుత్వానికి బ్యాంకు ఆఫ్ ఫ్రాన్స్‌చేత రుణం యిప్పించారు. ఈ బ్యాంకు ఇదివరకే జనవరి 22 వ తేదీన ప్రభుత్వానికి 2500 కోట్ల ఫ్రాంకులను అప్పిచ్చిందన్న విషయం గమనించాలి. ఈ పరికొత్త అప్పు ఇవ్వకుంటే తన ఉద్యోగులకు జీతాల నివ్వటానికి ప్రభుత్వంవద్ద కానీకూడా లేదు.

దీనినిబట్టి ఫ్రాన్సులో విజృంభిస్తూన్న ఆర్థిక కేళాలీన్నీ, ప్రజలలో వ్యాప్తిస్తున్న నిరుద్యోగ తీవ్రతనూ తెలుసుకోవచ్చు.

పారిశ్రామికోత్పత్తి పతనం

1952 వరకూ పరిశ్రమలలో ఉత్పత్తి కొద్దికొద్దిగానైనా పెరుగుతూ వచ్చింది. కాని '52 ప్రారంభంతో దాని పతనం ప్రారంభ మయింది. ముఖ్యంగా ప్రజావసర వస్తువుల ఉత్పత్తి బాగా తగ్గిపోయింది.

1951 లో బట్టల పరిశ్రమలోనూ, చెప్పుల పరిశ్రమలోనూ దుస్థితి ఏర్పడింది. 52 లో అది మిగిలిన వాని కక్కూడా పాకింది. బొగ్గు విడుదల తగ్గింది. ఇనుము, ఉక్కు, మోటారు పరిశ్రమ మొదలయినవాని ఉత్పత్తి నూటికి 20వరకు తగ్గింది. రైల్వేలు, రోడ్లు మొదలయిన ప్రభుత్వాధీన పరిశ్రమలు రమారమి సగానికి సగం తగ్గాయి. కాని యుద్ధావసరవస్తువుల ఉత్పత్తి పెరిగింది. ముడిసరుకుల ఎగుమతులు హెచ్చాయి. వీనితో ఫ్రాన్సుకు అర్థ వలస రాజ్యాల లక్షణం అబ్బింది.

ఈ దుస్థితి వ్యవసాయానికూడా పాకింది. దేశంలో వ్యవసాయోత్పత్తుల విడుదల తగ్గింది. రైతులు ఎరువులు కొనడం తగ్గించారు. వ్యవసాయ వస్తువుల ఎగుమతులుకూడా తగ్గాయి.

ఉత్పత్తి తగ్గడంతో రవాణాలూ తగ్గాయి.

నిరుద్యోగం క్రమంగా తీవ్రం అవుతూంది.

ప్రభుత్వపు లెక్కల ప్రకారం నిరుద్యోగ భృతి తీసుకొంటున్నవారి సంఖ్య 51 మార్చికన్న 52 మార్చి నాటికి నూటికి 84 వంతులు పెరిగింది. పూర్తి నిరుద్యోగుల సంఖ్య 53 లో 6 ల. 52 వేలు. వీరికి ప్రక్క ఓపూట పని వుండీ, వుడకా కాలక్షేపం చేసేవారు మరో 20 లక్షలున్నారు. ఆర్థిక సాంఘిక సమస్యల పరిశీలనా కేంద్రం వారి లెక్కల ప్రకారం కార్మికుల కిచ్చిన జీతాల మొత్తం 1951 కంటె 52 లో 34,00,00,000 (ముప్పయి నాలుగువందల కోట్లు) ఫ్రాంకులు తగ్గింది.

కాని, రెండోవేపున పెద్ద గుత్త సంస్థల లాభాలు పైకెక్కిపోయినాయి. లాభాలను పెంచుకోడంతోపాటు గుత్త సంస్థలు బ్యాంకుల సాయంతోనూ, ప్రభుత్వ సహాయంతోనూ ఎన్నో చిన్న పరిశ్రమల్నీ, ఓమోదారి పరిశ్రమల్నీ తొక్కివేస్తున్నాయి. ఆవిధంగా పెట్టుబడులు ఒకేచోట పోగుపడిపోతున్నాయి.

ఇప్పుడు సాధారణప్రజలే కాకుండా దూరదృష్టి వున్న బూర్జువావర్గ ప్రతినిధులు కూడా 1953 జనవరి 6 న ఫ్రెంచి పార్లమెంటులో జేక్సుమూర్లా ఇచ్చిన వివరణను అంగీకరిస్తున్నారు. ఆయనతనాడు ఫ్రాన్సుపొందుతూన్న కష్టాలకు నాలుగుకారణాలు చెప్పారు.

మార్చి 24 న తేదీన ఫ్రెంచిపాలకులు అమెరికను డాలర్లకోసం దేవిరిస్తూవాషింగ్టను బయలుదేరారు. వెడుతూ వెడుతూ అమెరికనులకు విశ్వాసం కలిగించేటందుకై ఫ్రెంచి ప్రజాతంత్రవాదులమీద కార్మిక సంస్థలమీద దాడిచేసి పెక్కుమందిని అరెస్టుచేశారు. ఈ అరెస్టులకు వెనుకనున్న ఫ్రెంచిదేశపు ఆర్థిక, రాజకీయ పరిస్థితిని వివరిస్తూ, ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు 'ఫ్లోరిమా బాంటే' కొమిన్‌ఫారమ్ పత్రికలో వ్రాసిన వ్యాసానికిది సంగ్రహ రూపం.

1. ఫ్రెంచి ఆర్థిక వ్యవస్థను యుద్ధకాలపు పరిస్థితులకు మార్చారు.

2. కార్మికుల, సాధారణ ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవడం వలన దేశంలో సరుకుల విడుదల పడిపోయింది.

3. అమెరికా పెత్తందారీతనం ఫలితంగా ఎగుమతి సౌకర్యాలు తగ్గిపోయాయి.

4. యుద్ధ పరికరాలపై విపరీతమైన వ్యయం చేస్తున్నారు.

స్టాలిన్ వివరించినట్లు ఆధునిక పెట్టుబడిదారీ విధానయొక్క మూల సూత్రం ఎంత విధ్వంసకరంగా వుందో ఫ్రెంచిదేశపు పరిస్థితులు విస్పష్టంగా చూపిస్తున్నాయి.

ప్రజల ప్రతిఘటన

ఫ్రాన్సు ఆర్థికస్థితి చిక్కుల్లో పడ్డ కొద్దీ, కష్టజీవుల ప్రతిఘటన కూడా తీవ్రరూపం ధరిస్తూంది. రెండోవేపున ఫ్రెంచి బూర్జువావర్గం తమకు తగినంత ధనసహాయంలేక, పశ్చిమ జర్మనీ పోటీకి ఉక్కిరి బిక్కిరియై పోతున్నారు. అమెరికాజర్మనీని తన 'కోడి'గా తయారీ తినిపిస్తూ, ఫ్రెంచిపెట్టుబడిదారుల్ని మాడుస్తూంది.

ఫాసిస్టు వైన్యాల పునర్నిర్మాణంతో ఫ్రాన్సు స్థితి ప్రమాదంలోపడ ప్రజలు మరింత ప్రతిఘటిస్తున్నారు.

ఓ వేపున వీట్‌నామ్‌లో యుద్ధం తీవ్రం అయ్యేలావుంది. రెండోవేపున అమెరికా మరో ప్రపంచ యుద్ధానికి సన్నాహాలు చేస్తూంది. ఈ రెండూ ఫ్రెంచి కార్మికులకు సుతరామూ ఇష్టం లేదు. ఫ్రెంచి బూర్జువావర్గంలో కూడా కొందరు యిష్టపడటంలేదు.

ఫలితంగా ఫ్రాన్సులో వచ్చిన తీవ్ర వ్యతిరేకతకు జంకి బాన్ సంధినీ, పారిస్ మిలిటరీ సంధినీ ఫ్రాన్సు పాలకులు పార్లమెంటు చేత ఆమోదింపచేయలేకపోయారు.

'యూరోపు కూటమి'లోని దేశాల మధ్య, ఆ దేశాలకూ అమెరికాకూ మధ్యనున్న వైమత్యాలు రోజులు గడిచిన కొద్దీ తీవ్రతరం అవుతున్నాయి

అందుకే బాన్ (జర్మనీ) సంధినీ, పారిస్ సైనికసంధినీ ఏరూపంగా ఆమోదింపచేశామనేందుకు అమెరికా పాలకులు అష్టకష్టాలు పడుతున్నారు. ఆగ్రహంతోనే వారు కార్మికులపైన, దేశభక్తులపైన నిర్బంధచర్యలను తీవ్రం చేయమని ఫ్రెంచి ప్రభుత్వంమీద వత్తిడి తెస్తున్నారు.

ఫ్రెంచి పాలకులు తమకు హామీల నివ్వాలని అమెరికనులు పట్టుబట్టారు. వారు తమ దేశద్రోహ చర్యలను ప్రతిఘటించడంలో ప్రజానీకాన్ని ముందుకి నడుపుతున్నారనే అక్కసుతో ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీమీదా, జనరల్ కన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్ (సి.జి.టి.)మీదా దారుణమైన నిర్బంధవిధానాన్ని అమలు జరుపుతున్నారు. దేశంలో ప్రజాతంత్ర హక్కుల రక్షణకు, జాతీయ స్వాతంత్ర్య రక్షణకు, శాంతి రక్షణకు సాగుతూన్న పోరాటాలలో ఈ రెండు సంస్థలూ ముందు నిలచి నడపడం ఫ్రెంచి పాలకులకు, వారి వెనుకనున్న అమెరికను సామ్రాజ్యవాదులకు కంటకంగా వుంది.

ఐసెన్ హోవరును, డల్లెసును డాలర్లకోసం దేవిరించేటందుకై అమెరికా వెడుతూన్న ఫ్రెంచి ప్రభుత్వ మంత్రులు తమ ప్రభుత్వాని కిచ్చిన డాలర్లను వృథాపుచ్చడంలేదనీ, పెంటర్ మెకార్తీ పద్దతులలో ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీనీ, ప్రజాతంత్రవాదుల్నీ అణచివేయడానికై సక్రమంగానే ఉపయోగించామనీ చెప్పదలచారు.

మార్చి 24 నాడే ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కార్మికనాయకుల అరెస్టులలో వున్న ఈ కీలకాన్ని బయట పెట్టింది. పట్టి చేతు లూపుకుంటూ తమ యజమానుల ఎదుట పడడం ఇష్టంలేక రెనీ మేయరు ఫ్రెంచి ప్రజల స్వాతంత్ర్యాన్ని అరికడుతూ ఈ చర్యలకు దిగేడని వారు స్పష్టం చేశారు.

మునిసిపల్ ఎన్నికలు

ఇక్కడ మరొకటికూడా వుంది. ఫ్రెంచి మునిసిపాలిటీలలో ఎన్నికలు రాబోతున్నాయి. పినే ప్రభుత్వం, మేయర్ మంత్రివర్గం ప్రజలను మరింత దారిద్ర్యంలోకి కష్టాలలోకి నెడ్డిచినాయని కమ్యూనిస్టు పార్టీ ప్రజానీకం ఈడ్చిచూపింది. ప్రజలను కమ్యూనిస్టుల ప్రచారం ఆకర్షిస్తూంది.

ప్రస్తుత సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన పరిష్కార మార్గం దేశాభివృద్ధికి అనుకూలంగా వున్నదని ఫ్రెంచిప్రజ అధికాధికంగా గ్రహిస్తూంది.

సి. జి. టి. ని విచ్ఛిన్నంచేసి, కార్మికులను విడదీయడానికై మితవాద సోషలిస్టు నాయకులు, అమెరికా డబ్బుతో బ్రతుకుతూన్న 'ఫోర్సు ఒరీరే' లు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయినాయి.

కార్మిక వర్గం సి. జి. టి. మీద అమిత విశ్వాసం చూపుతూంది. ఎంతో తీవ్ర నిర్బంధాల్ని అమలు పరచినా, ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో (పారిటీ కమిషన్లు) బొగ్గు, ఇనుము, గని కార్మికులు నూటికి 80 నుంచి 87 వరకు సి. జి. టి. ప్రతినిధులకే వోటుచేశారు.

అందుచేతనే ఫ్రెంచి ప్రజలను అణచివేసి, వారిని యుద్ధరంగాల నీడ్చేటందుకోసం నీలుగా సి. జి. టి. పై పెద్దబెబ్బ తీయడానికి పోలీసు దొంగ పత్రాలతో ఈ దాడిని కుట్ర చేసింది.

కార్మికవర్గ సంస్థలపై ప్రభుత్వం తీవ్రమైనదాడిని ఊహించింది. కార్మిక వర్గాన్ని విడదీస్తే 'జాతీయైక్యత'కు పునాది విచ్ఛిపోతుందనీ, అదిలేకపోతే దేశమంతటా ప్రజల్ని పోరాటానికి ప్రోత్సహించి నడిపించేవారుండరనీ వారి ఆలోచన.

ప్రభుత్వంయొక్కా, అభివృద్ధినిరోధకులయొక్కా దాడులను ప్రతిఘటించి ఫాసిజాన్నీ, యుద్ధాన్నీ వ్యతిరేకించి పోరాడడంలో శ్రామికవర్గమూ విభిన్న దృక్పథాల దేశభక్తులూ ఏకం అవుతున్నారు.

పోరాడాలనే పట్టుదల క్రమంగా వృద్ధిపొందుతూంది. డాలర్లకోసం ఫ్రెంచి దేశ స్వాతంత్ర్యాన్ని అమెరికనుల కమ్ముకున్న మంత్రుల పద్దతులకు 'ఛీ' అంటున్నారు. ఒక మూల కొరియను ప్రజా ప్రభుత్వము, చైనా ప్రజా ప్రభుత్వము, సోవియటు ప్రభుత్వము శాంతి ప్రయత్నాలు చేస్తూంటే రెండోవేపున ఫ్రెంచిమంత్రులూ, అమెరికా పాలకులూ కొత్త యుద్ధాలకు ఆలోచనలు సాగిస్తున్నారు.

దినదినం 'లాహ్యుమనైటు' పత్రిక దేశవ్యాప్తంగా సాగుతూన్న పెద్ద, చిన్న సమ్మెలను గురించీ, ప్రదర్శనలను గురించీ వార్తలు ప్రకటిస్తూంది.

'ఫోర్స్‌ఒరీరే', 'క్రిస్టియన్ వర్కర్స్ ఫెడరేషను'లు ప్రభుత్వాన్నీ, వారి విజయోన్ముఖంగా సాగిపోతూంది.

చిత్తూరు లేఖ

'ఇన్నిగంజినీళ్లయినాపోసి మాప్రాణాలునిలబెట్టండి'

చిత్తూరు తాలూకా ప్రజల ఆర్తనాదం

చిత్తూరు తాలూకా వివిధ గ్రామాలలో పర్యటించిన అనంతరం, క్షామ పరిస్థితుల తీవ్రతనుబట్టి అచ్చట గంజి కేంద్రాలు స్థాపించడం, శిస్తు రెమిషన్‌లు ఇవ్వడం అత్యవసరమని 'విశాలాంధ్ర' విలేఖరి తెలియజేస్తున్నాడు.

తిమ్మాపురం, మరకాలకుప్పం, దక్షిణ బ్రాహ్మణపల్లె, కోటూరు, పానాటూరు, పల్లూరు, అనుపు, గొల్లమడుగు యిలా చిత్తూరు తాలూకాలో బాగా పంటలు పాడైపోయిన గ్రామాలలో కొన్ని మాత్రమే. ఈ గ్రామాలన్నీ కొండల, గుట్టల మెట్ట ప్రాంతాలు. ఈ గ్రామాలలోను వీటికి సంబంధించిన హరిజనవాడల్లోను 2500 యం॥ పైగా వున్న నంజ, పుంజ భూముల్లో 3500 యం॥ సాగుచేసి రాగి, వరి వైర్లు, గుమ్మడి తోటలు వేశారు. ఈ మొత్తం ప్రదేశంలో పానాటూరు భూస్వామి రామిరెడ్డిగారి నీటి పంపుల క్రింద సాగైన పల్లపు భూములు, మరకాలకుప్పం రెడ్డిగారి స్వంత బావుల క్రింద సాగైన కొద్ది భూములు తప్ప మిగతా రైతాంగ మంతటికీ రెండు అణాల పంటకంటె జాస్తిరాదు. అడుగు పైగా సన్నగా పెరిగిన అనేక పొలాల్లో మైరును పశువులు మేస్తూ వుండటం యింకా ఒక వారం వరకు కళ్లార చూడవచ్చు. ఎంతో ఆదాయం వస్తుందని ఆశించిన గుమ్మడి తోటలు నీళ్లకొరతవల్ల చీడపట్టి సగం కాపు అయినా కాయలేదు. కోటూరు వాస్తవ్యులు వెంకట్రాయ పిళ్లెగారికి 10 యకరాల పొలం, 4 స్వంత బావులు, 5 బావుల్లో భాగం వున్నప్పటికీ వీటిలో నీళ్లు ఎండిపోయినందున తన పొలంనుంచి తన యింటికి ఒక్క శేరుగింజలైనా రాలేదని తెలియజేశారు.

బావులలో నీరు శూన్యం

అదేవిధంగా ఎ. మునిస్వామిరెడ్డి అనే రైతు సెల్లితోపు మోటబావి (3×5×1½ x.) లో 9 వ భాగంఉంది. ఆ బావి నీళ్ళను 9 మంది పంచుకోవాలి. నీళ్ళు నాలుగనే భయంతోనే రవకున్న 3 ఎకరాల భూమిలో ½ యం॥ మాత్రం రాగి నాటినారు. ఈ రాగి పైరుకు అయిన ఖర్చులు - సత్తువ 3 బండ్ల ఎరువు పోను, గొర్రెలమందకు 20 శేర్ల రాగులు, నాటు కూలి రు. 6/- కలుపు కూలి రూ 1-4-0, సల్ఫేట్ రూ 5-10-0, కోత కూలి 22 శేర్ల రాగులు. ఇందులో యీ రైతుకు పండిన రాగులు 75 శేర్లు! తనకు నిమ్మతోట బావి అనే మోటబావి వున్నదని, దానిని లోతు తీయించుకోడానికి 6 దఫాలు దరఖాస్తులు పెట్టుకుని ఎన్నోసార్లు చిత్తూరు ఆఫీసుచుట్టూ తిరిగానని, లంచం యివ్వలేకపోయినందున తనకు అప్పుగాలేదని వారు చెప్పారు.

పనులు లేవు

ఎండిపోయింది పోగా మిగిలిన పైర్లను రైతుకుటుంబాలలోని స్త్రీలు, పిల్లలు కోసుకోవటం, గడ్డి త్రొక్కించుకోవటంవల్ల హరిజనులకు, పొలంలేని దీనకూలీలకు పనులులేక, వేరుశనగ్యం తరంగానక ఆకొండగుట్టలలో దొరికే చిరుగు పుల్లలమోపులు తెచ్చి 3-4 అణాలకు అమ్ముకుంటూ రెండేనిదినాలకైనా పొయ్యి గాడెయ్యలేక బాధపడుతున్నారు. ఇంతవరకుబాగా బ్రతికిన రైతు కుటుంబాలు పంటలుపండక, వేరు మార్గంగానక తమకున్న సగలన్నీ అమ్మివేశారు. గ్రామాలలో ఏ రైతు స్త్రీ మెడలోను, చేతిలోను మాకు బంగారు నాణేలు కనిపించలేదు వారు ప్రస్తుతం తమ పొలాల్లో 20 - 30 యేండ్లుగా పెరిగిన చింత, నేరేడు వగైరా మాకులన్నీ కొట్టించి 10 మైళ్లు దూరానవున్న నేలూరు పట్టణానికి తోలుకొనిపోయి అమ్ముకుంటున్నారు.

పలసలు

పస్తులుండలేక రేణిగాపురం, మరకాలకుప్పం, తిమ్మాపురం హరిజనవాడల నుంచి, గుంటముందర మాదిగవాడనుంచి 15 కుటుంబాలు, పల్లూరు మాల మాదిగవాడలనుంచి 13 కుటుంబాలు మైసూరు యిలాకా 'మాండ్యా'కు వలసలు వెళ్లారు. కోటూరు హరిజనవాడ నుంచి 60 మంది హరిజనులు చెంగుకూరు, హోస్ పేటలకు వలసవెళ్లారు.

వారి యిళ్ళ తలుపులు తాళాలు పెట్టివున్నాయి. భార్యా బిడ్డల కటికి పస్తులు చూడలేని భర్తలు కుటుంబాలనువదలి వెళ్ళిపోయారు. తిమ్మాపల్లె హరిజనవాడలో వళ్ళియమ్మ అనే హరిజన స్త్రీని, నలుగురు పసిగందుల్ని వదలి ఆమె భర్త కందస్వామి 2 నెలలక్రితం ఎటుపోయాడో ఆమె చెప్పలేకుండా వుంది. మరకాలకుప్పం హరిజనవాడలో రాజరత్నం అనే హరిజనుని యింట్లో వున్న 7 గురు బిడ్డలు గంజి సహితం లేక అల్లాడుతున్నారు. ఆ యింటిలో కొంతికుండలన్నీ చూశాక మాకు కనుపించిన ఆహారం పచ్చి యీతాకాయలు మాత్రమే

త్రాగే నీటికి సరాదా కరువు

త్రాగేందుకు నీటికిగూడ కొన్ని గ్రామాలు నోచుకోలేదు. కాటూరు గ్రామ జనభా 400 పైగావున్నా ఆ గ్రామంలో గ్రామస్తులదిగాని, ప్రభుత్వం వారిదిగాని ఒక్క నీళ్ళబావైనా లేదు. అందువల్ల ఆ గ్రామ స్త్రీలు ప్రక్కనున్న పొలాల్లో నీళ్లు తెచ్చుకుంటున్నారు. పల్లూరు మాలవాడలో ప్రభుత్వంవారి బావి పూర్తిగా ఎండి వున్నది. అందువల్ల యీ హరిజనులు రెండు ఫర్లాంగుల దూరాన పొలంలో వున్న మోటబావుల్లోదిగి నీళ్ళు తెచ్చుకుంటున్నారు. పల్లూరులో వున్న గ్రామస్తుల మంచినీళ్ళబావి 51 అడుగుల లోతున 1½ అడుగుల నీళ్ళు మాత్రం వున్నాయి. ఈ ఎండలకు ఆ నీళ్ళు 15దినాలలోనే ఎండిపోవచ్చునని గ్రామపెద్దలు చెప్పారు.

ఈ గ్రామాల ప్రజానీకానికి నూటికి యిద్దరికంటె ఏ విధమైన ప్రభుత్వపు ఋణాలు ముట్టలేదు. పరిస్థితులు ఇట్లా వున్నా ప్రభుత్వపు వుద్యోగులు శిస్తులు, సెస్సులు వసూళ్ళకు పూనుకుంటున్నారు. రెండు అణాల పంటకంటె మించని యీ గ్రామాల రైతాంగం ప్రభుత్వపు చర్యల్ని నిరసిస్తున్నారు.

గండిదొడ్లు పెట్టించమని వీలు, కరువు పనులు అప్పులు శిస్తు రెమిషన్ యివ్వించమని రైతులు, యింకుకూడాను తమను ఎక్కడికి నమ్మన్నా వచ్చేందుకు సిద్ధంగా వున్నామని ప్రతి గ్రామాన తెలియజేశారు.

ఇండోచైనా సంపూర్ణ విముక్తి

సాధించేవరకు విశ్రమించరాదని కార్మికప్రజాపార్టీ కేంద్రకమిటీ హెచ్చరిక

వియత్‌నాం దేశం అంతటా ప్రజల రాజకీయ కార్యాచరణను తీవ్రతరం చేయవలెననీ, ఫ్రెంచి సామ్రాజ్య వాదులను పూర్తిగా తరిమివేసేవరకు విశ్రమించరాదనీ, ఈ మధ్య సమావేశమైన వీట్‌నామ్ కార్మిక ప్రజా పార్టీ కేంద్రకమిటీ విస్తృత సమావేశం ఒక ప్రణాళికను ఆమోదించింది.

డాక్టరు హోచిమిన్ అధ్యక్షావ పనిజేస్తున్న పార్టీ 'కార్మిక ప్రజల పార్టీ' అని వ్యవహరిస్తున్నది.

ఈ సమావేశంలో సోవియటు కమ్యూనిస్టుపార్టీ 19 వ కాంగ్రెసు తీర్మానాలను స్టాలిన్ రచించిన 'సోషలిస్టు విధానంలోని ఆర్థిక సూత్రాలను' అధ్యయనం చేయటం జరిగింది. వాని దృష్ట్యా జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను సమగ్రంగా సింహావలోకనం చేసిన మీదట 1953 లో పార్టీ అనుసరించవలసిన ఈ క్రింది ప్రణాళిక అంగీకరించబడ్డది.

ఈ ప్రణాళికలో ఐదు ప్రధానాంశాలున్నవి.

ఫ్రెంచి ఆక్రమిత ప్రాంతంలో

1. ప్రజల రాజకీయ కార్యాచరణను తీవ్రతరం చేయాలి. అన్ని ఇతర కార్యక్రమాలకంటేకూడ ఇది ముఖ్యం. భూమిశిస్తు తగ్గింపుకు, వడ్డీరేటుతగ్గింపుకు జరిగే ఆందోళనను తీవ్రతరం చేయాలి. ఫ్రెంచి భూస్వాములకు, దేశద్రోహులకు చెందిన భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనపరుచుకొని రైతులకు పంచిపెట్టవలెనని ఆందోళన చేయాలి.

విముక్త ప్రాంతంలో

2. వైన్యంలో పనిచేసే పార్టీ కమిటీలు రాజకీయ నాయకులుగా అభివృద్ధిగావాలి. సైనిక తరిఫీదునిచ్చే విషయంలో మార్పులు తీసుకురావాలి.

3. అధికోత్పత్తి కార్యక్రమాన్ని ఉత్సాహపూరితంగా కొనసాగించటానికిగాను పోటీలు ఏర్పరచాలి. ప్రజలలో సాగించే ఆందోళన కార్యక్రమంతో ఈ పనిని సమన్వయం చేయాలి. ప్రజల జీవిత ప్రమాణాన్ని వృద్ధిచేయటానికి కృషిచేయాలి. వరదప్రమాదాలు రాకుండా, ఆహారకొరత రాకుండా ముందుగానే తగు జాగ్రత్తలు వహించాలి. ప్రభుత్వ వ్యాపారము, బ్యాంకువ్యాపారం వృద్ధిగావించాలి. పెత్తందారీతనం, దుబారాఖర్చు తదితర లోపాలను పరిపాలనా యంత్రం నుండి తొలగించేందుకు నిరంతరకృషి చేయాలి.

గెరిల్లా పోరాటం

4. శత్రుఆక్రమిత ప్రాంతంలో గెరిల్లా పోరాటాన్ని తీవ్రతరంచేయాలి. గెరిల్లా ప్రాంతాలను, గెరిల్లా కేంద్రాలను విస్తృతంచేసి దృఢతరం చేయాలి. కీలుబొమ్మ ప్రభుత్వాన్ని, కీలుబొమ్మ సైన్యాన్ని ఏర్పరచటానికి ఫ్రెంచి సామ్రాజ్యవాదులు చేసే ప్రయత్నాలను భగ్నంచేయాలి. శత్రువుచేసే రాజకీయ దుష్ప్రచారాన్ని ఎదుర్కోవాలి. శత్రుప్రాంతంలోవున్న పార్టీ నిర్మాణాన్ని దృఢతరంచేసి పార్టీ నాయకత్వాన్ని ఐక్యం చేయాలి.

పార్టీ కమిటీలు

5. గ్రామ విముక్త ప్రాంతంలోని పార్టీ కమిటీలకార్యక్రమాలను సెల్లుకార్యక్రమాలను తీవ్రతరంచేయాలి. పార్టీని పునర్నిర్మించి, పార్టీకి ఇతర ప్రజా సామాన్యానికి మధ్యఘనిష్ట సంబంధాలు ఏర్పరచాలి.

పార్టీ సభ్యులందరూ శత్రువుల గూఢచారి చర్యలను వేయికళ్ళతో కనిపెట్టి ఉండవలెనని హెచ్చరించటం జరిగింది.

చిత్రసమీక్ష :

"కన్నతల్లి"

కన్నబిడ్డల ఎడ తల్లిప్రేమ ఇతివృత్తంగాగల చిత్రాలు ఇటీవల రెండు మూడు వచ్చాయి. తనబిడ్డలు సన్మార్గులైనా దుర్మార్గులైనా వారిపై తల్లిప్రేమ చెరిగిపోదని ఆ చిత్రాలు నిరూపించ ప్రయత్నించాయి. "కన్నతల్లి" అదే కథను తీసుకున్నప్పటికీ ఇంతవరకూ చూడని ఒక కొత్తమార్గంలో తల్లి పాత్రను చిత్రీకరించింది. చిత్రం చూడగానే "బిడ్డలనుతల్లి ప్రేమించడమంటే ఇది" అని ప్రేక్షకులచే తల లూపించగలిగింది.

మితిమీరిన దుబారా ఖర్చుతో ఆస్తినంతా తగులేసుకున్న ఎలపతి నిరాశ నిస్పృహలతో భార్యను, బిడ్డలను వదలి సన్యాసుల్లో కలిసిపోతాడు. చలపతి భార్య శాంతి ధైర్యాన్ని విడనాడక ఇద్దరు పసిబిడ్డలను కష్టించి, శ్రమించి పెద్దవారిని చేస్తుంది.

పెద్దవాడు రాము ప్రయోజకుడై తమ్ముడిని పెద్ద చదువుకోసం మద్రాసుకు పంపగా, అక్కడ తమ్ముడు శంకర్ దుర్వ్యసనాలకు లోనై తన్ను పంపే డబ్బును జూదాలకు, తాగుడు సరదాలకుతగలేస్తాడు. ఆఖరికి సానితో తిరగాదాపడి రివాల్వరుతో ఆమెను కాల్చివేసే సమయంలో తల్లి అక్కడకు వస్తుంది. కొడుకు చేసిన హత్యానేరాన్ని తనపై వేసుకుని బిడ్డను రక్షించుతుంది.

బిడ్డలు కృతఘ్నులుగా ప్రవర్తించినా వారిపై ప్రేమను విడవడాని తల్లులను మాత్రమే మనం ఇంతవరకూ వచ్చిన చిత్రాలలో చూచాం.

కాని యీకన్నతల్లి శాంత జీవితం యెడల ఆశాభావం, కష్టాలను ఎదుర్కోడంలో పట్టుదల, గాంభీర్యం, కన్నబిడ్డ తప్పుచేసినపుడు అసహ్యించుకోగల చైతన్యంగల మాతృమూర్తి.

తనభర్త కుటుంబాన్ని వదలి వెళ్ళిపోయినా, ధైర్యాన్ని కోల్పోక కండరాల బలంతో శ్రమించి బిడ్డలను పెంచి పెద్దవారిని చేస్తుంది. అయితే ఆమెప్రేమ విచక్షణా రహితమైన గుడ్డిప్రేమకాదు. చిన్నకొడుకు దుర్మార్గాన్ని ఆమె సహించలేదు. అన్నకు భాగంపెట్టమని అడిగి, అతడిపై చేయి చేసుకోబోయినప్పుడు తానే చిన్నకొడుకును చెంపపెట్టు పెడుతుంది. ఈయింట్లో నీకు స్థానంలేదంటుంది. ఇంట్లోనుంచి నగలు దొంగిలించి చిన్నకొడుకు వెడుతు

(తరువాయి 6వ పేజీలో)

కథానిక

(3 వ పేజీ తరువాయి)

వచ్చా"నని ఆక్సరాలీ ట్రాలీలోవచ్చిన మెయిలు బ్యాగుల్ని ఒక్కొక్కటి లెక్కపెట్టుకుంటూ బండిలో వేస్తున్నాడు.

రైల్వేమెయిలు సర్వీసులో సార్టరు ఉద్యోగం! బొందిలో నరకయాతన అనుభవించడమే. మరీ రాత్రిళ్ళు పని చేసే సార్టర్లగతి వేరే చెప్పక్కర్లా. వరుసగా రెండురాత్రులు నిద్రలేకుండా పని చేయాలి. పనిచేసినతర్వాత, డిపార్టుమెంటు లెక్కగట్టియిచ్చే విశ్రాంతి కాలం చాలదు. అవుటుస్టేషను అలవెన్సు బాగాతింటే ఒక్కపూటకు సరిపోదు. రెస్టు హౌసుజీవితం దుర్భరంగా వుంటుంది. వైపెచ్చు డ్యూటీలో తప్పులు జరుగుతున్నాయని డిపార్టుమెంటు సార్టర్లను విచక్షణా రహితంగా శిక్షిస్తూంటుంది. ఆర్. యం. యస్. లో పనిచేసేవాళ్లు ఫైనను తీసుకోకముందే ఎంతోమంది చచ్చిపోతూ వుంటారు. క్షయ మొదలైన భయంకర వ్యాధుల్తో బాధపడుతూ వుంటారు. యిచ్చే విశ్రాంతి కాలం, అవుటుస్టేషను అలవెన్సు చాలడంలేదని ఆందోళనచేస్తే, ప్రభుత్వం 'మా కోర్కెలు న్యాయమయినవే, అయినప్పటికీ యిప్పుడు మావద్ద డబ్బు లేదు. చూద్దాం చూద్దాం' అంటుంది. యిహ లాభం లేదనుకొని 'ప్రత్యక్ష చర్య'కు గడంగితే, ప్రజలకు అసౌకర్యాలు కలుగజేస్తున్నారు వీళ్లు అని ప్రభుత్వం తీర్మానిస్తుంది. ముందు పరార్థం, తరవాత స్వార్థం అంటుంది. ముందు మా అర్జీ తీర్చండి తరవాత పరార్థం తీరుస్తాం, మేంమాత్రం ప్రజలంగామా? మాగతేంటి అని కొక్కి వక్కాణిస్తే, వీళ్ళందర్నీ కమ్యూనిస్టులుగా, దేశద్రోహులుగా, అసాంఘికశక్తులుగా చిత్రస్తుందీ ప్రభుత్వం. యింతకన్నా అన్యాయం యెక్కడుంది? ద్రోణాచలంబండి వెళ్ళిపోయింది. అప్పటికి పదిగంటలయింది. స్టేషను నుంచి టైటబడి బస్సులో యింటికొచ్చాను. దామోదరం వచ్చాడో లేదో అని ముందు వారింటికెళ్లాను. నా భార్య అక్కణ్ణే వుంది. దామోదరం లేదు.

"దామోదరంగారు వచ్చి పిల్లను డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళారు. ఉన్నట్లుండి మళ్ళీ జబ్బు యెక్కువయిందండీ" అని నా భార్య చెప్పింది. దామోదరం కొంచెం ముందుగా యింటికొచ్చినందుకు సంతోషం కలిగింది. పిల్ల 'టైఫాయిడ్'లో పడబట్టే తండ్రి డాక్టరు దగ్గరకు తీసుకెళ్లాడనుకున్నాను. నేను మూత్రం యింటపుండి చేసేదేముంది? దామోదరం స్నేహితుడైన డాక్టరు యిల్లు నాకూ తెలుసు. వెళ్లి మాట్లాడుదామని బయలుదేరాను. పిల్లనెత్తుకొని యింటికి తిరిగివస్తూ దామోదరం నాకు దారిలోనే యెదుర